సమావేశము – VI
వాల్యూము – I
నెం. 1

వెల : రూ. 15-00
16 డిసెంబర్, 2016
శుక్రవారం,
(శక సం. 1938,
మార్గశిరం – 3)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం :<br>1. ప్రత్యేక ప్రస్తావన<br>2. వాయిదా తీర్మాన తిరస్కరణ | ... | 13 |
| III. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 13 |
| IV. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు | ... | 14 |
| V. | లఘు చర్చ :<br>రాష్ట్రంలో విద్యుత్తు స్థితి గురించి | ... | 14 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము - మొదటి రోజు)

## శుక్రవారం, డిసెంబర్ 16, 2016

(సభ ఉ. గం. 10.00 లకు జాతీయ గీతాలాపనతో ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

### I. ప్రశ్నోత్తరాలు

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసన సభ నియోజక వర్గం) సార్, నోట్ల రద్దుకి సంబంధించి మేము అడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం. ఇది ప్రజలకు సంబంధించిన ప్రధానాంశం. దయచేసి ముందు మీరు వినండి, తర్వాత మీరు ఏ నిర్ణయం తీసుకున్నా పర్వాలేదు, దాన్ని ఫాలో అవుదాం. వెయ్యి మరియు ఐదు వందల నోట్ల రద్దు వల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఈరోజు సభలో ఏ అంశాలు టేకప్ చేయాలో నిన్ననే మనం బిఏసిలో నిర్ణయించాం. నిన్న మనం మాట్లాడుకొని నిర్ణయించిన దాని ప్రకారం సభా సమయం ఒక్క నిముషం కూడా వృధా చేయరాదు. దయచేసి ఛైర్‌ని గౌరవించండి. మీరు ప్రస్తావించిన అంశంపై రేపు చర్చ ఉంది, దానిపై రేపు మాట్లాడుకుందాం. ఆ చర్చలో మీ ఆవేదన తప్పకుండా తెలియజేయండి. మీకే కాదు, ఆ అంశంపై సభ్యులందరికీ ఆవేదన ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్, నోట్ల రద్దుపై అడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం, దయచేసి ఎలౌ చేయండి. సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు . ముందు దీనిపై చర్చిద్దాం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసన సభ నియోజక వర్గం) సార్, బిఏసి లో మాట్లాడుకున్న మాట వాస్తవమే. కానీ ఇది సామాన్య ప్రజలకు సంబంధించిన ప్రధానాంశం. దయచేసి ఎలౌ చేయండి.

మిస్టర్ ఛైర్మన్: Kindly co-operate. ఈరోజు పోస్ట్ అయిన అందరి క్వశ్చన్స్ పూర్తి కావాలి. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం. రేపు మీరు ప్రస్తావించిన అంశంపై చర్చ ఉంది, తప్పకుండా రేపు దాని మీద మాట్లాడుకుందాం. క్వశ్చన్ అవర్‌లో ఏ బిజినెస్ ఎలౌ చేసేది లేదు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: హమ్ పే క్యోं గుస్సా కర్ రహే హై సాబ్ ?

మిస్టర్ ఛైర్మన్ : గుస్సా నహీ సాబ్, మై ప్యార్ సే బోల్ రహా హూ.

#### పాఠశాలల్లో డిజిటల్ పాఠ్యాంశాల అమలు

ప్రశ్న నెం. 1450(1)

సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ పాఠాలను రూపొందించడమవుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని అమలు పరచడమవుతుంది?

(ఇ) డిజిటల్ పాఠాలను బోధించడంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణను ఇవ్వడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) అవునండీ

(ఆ) 2016, నవంబరు 16వ తేదీ నుండి డిజిటల్ పాఠాలను ప్రారంభించడమయింది.

(ఇ) అవునండీ

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (ఉపాధ్యాయ నియోజక వర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, మరియు కరీంనగర్) అధ్యక్షా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమైన విషయం. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు పాఠ్యాంశాలు ఏవైతే ఉన్నాయో వాటిని మనం డిజిటల్ పాఠాల రూపంలో విద్యార్థులకు బోధించాలి. ఎక్కువ పాఠశాలల్లో మీరు డిజిటల్ తరగతులు ప్రారంభించారు. ల్యాంగ్వేజెస్ కానీ నాన్–ల్యాంగ్వేజెస్ కానీ, ఆ పాఠ్యాంశాలకు అనుగుణంగా డిజిటల్ పాఠాలుండాలి. నేను నవంబర్ 16 వ తారీఖున నాలుగు పాఠశాలలో డిజిటల్ పాఠాలను ప్రారంభించాను. కానీ ఆ పాఠాలు రెలెవెంట్‌గా, అప్‌డేటెడ్‌గా లేవు. రెండు సంవత్సరాల క్రితం తయారు చేసినవి ఉన్నాయే తప్ప అప్‌డేటెడ్‌గా లేవు. రెండు రకాలుగా ఈ డిజిటల్ పాఠశాలు ప్రారంభించాలి. ఒకటి – మన టివి ద్వారా, రెండు – రికార్డయిన వాటితోబాటు మనం చెబుతున్నవి. ఆ రికార్డయిన పాఠ్యాంశాలు ఏవైతే ఉన్నాయో అవి అప్‌డేటెడ్‌గా లేకపోవడంతో పిల్లలు అంత ఉత్సాహం చూపించలేకపోతున్నారు.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇటువంటి డిజిటల్ పాఠాలు ప్రారంభించడం చాలా సంతోషమే కానీ అవి రెలెవెంట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆరు నుంచి పదో తరగతి వరకున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా ఈ డిజిటల్ పాఠాలుండాలి. నేను ఆరోజు స్కూల్‌లో డిజిటల్ పాఠశాలు ప్రారంభించిన సందర్భంలో లీనియర్ ఈక్వేషన్స్‌కి సంబంధించిన డిజిటల్ పాఠాన్ని గమనించడం జరిగింది. సాధారణంగా అది టీచర్ బోధిస్తున్నట్లుగా ఉందే తప్ప కొద్దిగా అప్రోప్రియేట్‌గా ఉన్నట్లు అనిపించలేదు. దీని విషయంలో మార్పులు తీసుకొస్తే పిల్లలకు ఎక్కువగా ఉపయుక్తంగా ఉండే అవకాశం ఉంది. ఆమేరకు మార్పులు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ డిజిటల్ పాఠ్యాంశాల బోధన రెలెవెంట్‌గా, అప్‌డేటెడ్‌గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: (నామినేటెడ్) అధ్యక్షా, ఇంత చక్కటి ఆలోచన చేసినందుకు ముందుగా ప్రభుత్వానికి, మంత్రిగారికి నాధన్యవాదాలు తెలుపుతున్నాను. డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఆలోచన చేశారు. మా సహచర సభ్యులైన సుధాకర్ రెడ్డిగారు చెప్పినట్లు నవంబర్ 16వ తారీఖున మేము కూడా కొన్ని స్కూల్స్‌లో ఈ డిజిటల్ పాఠాలు ప్రారంభించాం. కానీ ఆ స్కూల్స్‌కి వెళ్లిన సందర్భంలో కొన్ని విషయాలు మేము గమనించాం. డిజిటల్ తరగతులు అవసరమే, కానీ దానికి సంబంధించిన పాఠ్యాంశాలను ఏ పద్ధతిలో చేయాలనే ఆలోచన చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. దానికి అవసరమైన ఎక్విప్‌మెంటుకి సంబంధించి మా నిధుల ద్వారా కొంత అక్కడక్కడ ఇచ్చాం. కానీ ప్రభుత్వమే దాన్ని సమకూర్చే అవకాశం ఉందా? పాఠశాలలకు చెందిన వాళ్లే సంవత్సరానికి వాళ్లకి వచ్చే రూ.60 వేలు, రూ.70 వేల ఫండ్స్‌లో రూ.40వేలు వెచ్చించి ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేసుకుంటున్నారు. కాబట్టి అటువంటి దానికి ప్రభుత్వమే వెచ్చించే ఆలోచన ఏమైనా ఉందా?

గౌరవ ఐ.టి. శాఖ మంత్రిగారు సభలోనే ఉన్నారు. వారి నేతృత్వంలో మన టివి ప్రసారాలు జరుగుతున్నాయి. డిజిటల్ పాఠాల బోధన మన టివి ద్వారా జరుగుతోంది. ఇంత చక్కటి కార్యక్రమం చేసిన సందర్భంలో సరైన ఎక్విప్‌మెంటు, నియంత్రణ, పర్యవేక్షణ లేకపోతే ఉపయోగం ఉండదు. కాబట్టి ప్రభుత్వం ద్వారా దానికి నిధులు వెచ్చించే ప్రతిపాదన ఏమైనా ఉందా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: థ్యాంక్యూ సార్. మొదటి రోజునే మీరు అపోజిషన్ సభ్యుల మీద కోపం చూపించకూడదని మనవి చేస్తున్నాను. ఈ మొదటి క్వశ్చన్‌లో డిజిటల్ లెస్సన్స్‌కి సంబంధించి డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పారు. న్యూ టెక్నాలజీ తీసుకొచ్చి దాన్ని ఇంప్లిమెంటు చేయడం, మన విద్యార్థులను 21వ శతాబ్దంలోకి తీసుకురావడమన్నది చాలా మంచిది. ఖచ్చితంగా రాష్ట్రానికి న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ఉండాలి. ఎందుకంటే ఈరాష్ట్రం ఆల్‌రెడీ 29వ ర్యాంకులో ఉంది, మన రాష్ట్రలిటరసీ కేవలం 66శాతమే. దీన్ని పెంచడానికి మీరేమి చర్యలు తీసుకున్నా దానికి మా సహకారం, ప్రజల సహకారం తీసుకోండి, అందులో తప్పేమీ లేదు.

అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా , మరీ ముఖ్యంగా హైదరాబాదులో ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వపరంగా సుధీర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తన నివేదికను కూడా సమర్పించింది. హైదరాబాదుకి సంబంధించి 131 ఉర్దూ మీడియం స్కూల్స్ ఉన్నాయి, వీటిల్లో సుమారుగా 23వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ 131స్కూల్స్‌లో 85 స్కూల్స్‌కి ఎలక్ట్రిసిటీ కనెక్షన్ లేదు. 35 స్కూల్స్‌లో ఫర్నీచర్ లేదు, ప్రైమరీ టీచర్స్ కొరత ఉంది. సుధీర్ కమిటీ రిపోర్టు ఇచ్చింది, రిపోర్టును ఆన్‌లైనులో కూడా పెట్టారు. మీరు కూడా దాన్ని తీసుకోవచ్చు. ఎలక్ట్రిసిటీ స్కూల్స్‌లో లేనపుడు డిజిటల్ పాఠాలు ఎలా బోధిస్తారన్నది ప్రధానమైన ప్రశ్న. 73 ప్రైమరీ స్కూల్స్

రెంటల్ బిల్డింగుల్లో ఉన్నాయి, no teachers, no facilities, no electricity in schools. కూర్చోవడానికి ఫర్నీచర్ లేదు. పేరుకే డిజిటల్ తరగతులని కాకుండా వాటికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి. మొట్టమొదటగా దానికి కావలసింది పవర్. పవర్ లేకుంటే కంప్యూటర్ నడవదు, పై పై రాదు. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే – మీరు డిజిటల్ తరగతులు ప్రారంభించండి కానీ దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పూర్తి స్థాయిలో తప్పకుండా ఏర్పాటు చేయమని కోరుతున్నాను. ఆ స్కూల్స్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించండి, ఆ స్కూల్స్‌కి కావలసిన టీచర్స్‌ని ఏర్పాటు చేయండి, అప్పుడే మన రాష్ట్రం లిటరసీ పర్సంటేజీలో నెంబర్ వన్ గా నిలబడుతుంది. అంతే గానీ నవంబర్ 16న నాలుగు స్కూల్స్‌కి వెళ్లి డిజిటల్ తరగతులు ప్రారంభించి డిజిటల్ తెలంగాణ అయిపోయిందంటే కాదు కదా !

శ్రీ పూల రవీందర్ః (ఉపాధ్యాయ నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, నూతన విద్యా విధానంలో భాగంగా డిజిటల్ విద్యను ప్రవేశపెట్టినందుకు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, విద్యాశాఖా మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది దేశంలో ఏ రాష్ట్రమూ టేకప్ చేయనటువంటి మంచి కార్యక్రమం. దృశ్య, శ్రవణ విద్యా విధానం వల్ల , ఆరు నుంచి పదో తరగతి వరకు పిల్లలు చూస్తూ వినడం వల్ల, అది వారికి ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంటుంది. మంచి స్కోర్ చేసే అవకాశం ఉంది. అయితే ఒక మంచి సాఫ్ట్‌వేర్ తయారుచేసి అన్ని పాఠశాలలకు ఇచ్చినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత .. తెలంగాణ విద్యార్థులకు టెక్నాలజీ అందుబాటులోకి తీసుకురావాలని, అకాడమిక్ స్టాండర్డ్స్ పెంచాలని, డిజిటల్ లిటరసీలో కూడా మన వాళ్లకి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిజిటల్ క్లాస్‌రూములు, కంప్యూటర్ ల్యాబ్స్ కూడా అన్ని ఉన్నత పాఠశాలల్లో దశల వారీగా ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారు విద్యాశాఖను ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే ఈ డిజిటల్ క్లాస్‌రూమ్స్ హైస్కూల్స్‌లో ప్రారంభించడానికి ముందు, నేను, మన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖామంత్రి రామారావు గారు రెండు, మూడు పర్యాయాలు విస్తృత స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి, రెవ్యూ చేసుకొని, ఏయే పాఠశాలల్లో ఈ డిజిటల్ క్లాసురూమ్స్ ఏర్పాటు చేయడానికి అవకాశముందో పరిశీలించి, పెద్దలు షబ్బీర్ అలీ గారు చెప్పినట్లు, ఎక్కడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందో, ఎక్కడైతే పవర్ సప్లై ఉందో, ఎక్కడైతే టీచర్స్ ఉన్నారో ఆ పాఠశాలల్లోనే మొదటి దశలో ఈ డిజిటల్ క్లాసు రూమ్స్‌ని ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. రాష్ట్రంలో 3472 ఉన్నత పాఠశాలల్లో , not in primary schools and upper primary schools, మాత్రమే మొదటి దశలో డిజిటల్ క్లాసు రూములను నవంబర్ 16 న ప్రారంభించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందులో జిల్లా పరిషత్ హైస్కూల్స్, గవర్నమెంట్ హైస్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కెజిబివి స్కూల్స్ ఉన్నాయి. అయితే 3472 హైస్కూల్స్‌లో మాత్రమే కాకరేపు జూన్, 2017 నాటికి అంటే వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని హైస్కూల్స్‌లో, అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఈ డిజిటల్ క్లాసు రూమ్స్‌ని ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

సోదరులు ప్రభాకర్ గారు మాట్లాడుతూ – ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రభుత్వపరంగానే ఏర్పాటు చేయాలని కోరారు. కేన్స్‌గానీ, యల్ఇడిలు గానీ, ప్రొజెక్టర్స్ గానీ, ఆర్వోటీస్ గానీ, పవర్ సప్లై గానీ అన్నీ కూడా ప్రభుత్వపరంగానే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అక్కడక్కడ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు కొంతమంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి కంట్రిబ్యూట్ చేస్తున్నారు, సహకరిస్తున్నారు. వాళ్లందరికీ నేను విద్యాశాఖా మంత్రిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వపరంగానే కేన్స్ గానీ, యల్ఇడిలు, ప్రొజెక్టర్స్, ఆర్వోటీస్, పవర్ సప్లై ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నామని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో మన టివి ఉంది. మన టివి విద్యావసరాల కోసం బాగా ఉపయోగపడుతోంది. మన ఐటి శాఖామాత్యులు దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు సెపరేట్ స్లాట్ కేటాయించడం జరిగింది. ఆ స్లాటును ఉపయోగించుకొని మన టివి ద్వారా పాఠాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా కేన్స్ ద్వారా కూడా చేస్తున్నాం. ఎక్కడైతే ఈ డిజిటల్ క్లాసు రూమ్స్ హ్యాండిల్ చేయవలసిన అవసరముందో, ఎక్కడైతే ఈ కంప్యూటర్ ల్యాబ్స్ హ్యాండిల్ చేయవలసిన అవసరముందో, వాటికి సంబంధించి అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు మేము వన్ డే కోచింగ్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇవ్వడం జరిగింది. ప్రధానంగా సోదరులు సుధాకర్ రెడ్డి గారు ఒక పర్టినెంట్ పాయింట్ చెప్పారు, రవీందర్‌గారు కూడా అదే మాట్లాడారు. కంటెంట్ ఏదైతే డెవలప్ చేశారో దాన్ని అప్‌డేట్ చేయలేదు, ఎప్పుడో రెండు, మూడేళ్ల క్రితం డెవలప్ చేసిన కంటెంటునే ఇప్పుడు ఉపయోగిస్తున్నారని చెప్పారు. అందుకనే

ఇప్పుడు సైయట్ ద్వారా అన్ని సబ్జెక్టులకు కంటెంట్ డెవలప్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పుడు స్టార్ట్ చేశాం. ఒకేసారి పెద్ద సంఖ్యలో స్టార్ట్ చేశాం కాబట్టి ఇలాంటి చిన్న చిన్న సమస్యలు వస్తున్నాయి. పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలి. ఒక మంచి కార్యక్రమం చేశాం. 2017, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి మన రాష్ట్రంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల్లో, అన్ని గురుకుల పాఠశాలల్లో, అన్ని మోడల్ స్కూల్స్‌లో, అన్ని కెజిబివి లలో నూరు శాతం డిజిటల్ క్లాస్‌రూములు ఉంటాయి.

సైయట్ ద్వారా డెవలప్ చేసిన లేటెస్ట్ కంటెంటుని అన్ని స్కూల్స్‌కి పంపిస్తాం. అన్ని స్కూల్స్‌కి ఎక్విప్‌మెంటుని అందజేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈమొత్తం ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుంది. ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు, డిజిటల్ లిటరసీ ఇంట్రొడ్యూస్ చేయాలి, కంప్యూటర్ ల్యాబ్స్‌ని స్కూల్స్‌లో ఇంట్రొడ్యూస్ చేయాలి, మీరు వర్క్‌వుట్ చేయమని చెప్పారు. వచ్చే సంవత్సరం దశల వారీగా స్కూల్స్‌లో కంప్యూటర్ ల్యాబ్స్‌ని పెట్టాలనే ఆలోచన చేస్తున్నాం. ప్రతిపక్షనాయకులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ – హైదరాబాదులో ఉన్న పాఠశాలలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తారు. ఈ మధ్యనే హైదరాబాదు జిల్లాలో ఉన్న 15 మంది ఎమ్మెల్యేలు వాళ్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ఒక కోటి రూపాయల చొప్పున స్కూల్ డెవలప్‌మెంటు కొరకు కంట్రిబ్యూట్ చేశారు. అలాగే వాళ్ల కలెక్టర్ కూడా తన క్రూషియల్ బ్యాలెన్స్ నుంచి, వాళ్ల స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ నుంచి ఒక కోటి రూపాయలు కంట్రిబ్యూట్ చేశారు. మేము విద్యాశాఖ తరుపున మ్యాచింగ్ ఇచ్చాం. ఇప్పుడు దాదాపు రూ.60కోట్లకి sanction proceedings, to provide basic facilities in Hyderabad schools only ఇచ్చాం. రూ.60కోట్లు మంజూరు చేశాం. వాళ్ల crucial balance, constituency development fund plus 50% matching grant... ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.4కోట్ల చొప్పున 15 నియోజకవర్గాలకు రూ.60కోట్లు మంజూరు చేశాం. ఈ మొత్తంతో హైదరాబాదులో ఉన్న అన్ని పాఠశాలలకు కలెక్టర్ ఆధ్వర్యంలో వాటర్ సప్లై గానీ, పవర్ సప్లై గానీ, ఇతర చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉన్నా గానీ వాటిని overcome కావడానికి మేము నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.** **వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర**

ప్రశ్న నెం.1420(2)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం. రంగారెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఆకుల లలిత, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని రైతులు వారి వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పొందడం లేదన్న విషయం వాస్తవమేనా ?

(ఆ) ఈ విషయంలో నీతి ఆయోగ్ నివేదికను సమర్పించిందన్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

(ఈ) రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కరువు పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించలేదన్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఉ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవ వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ & పశుసంవర్థక, మత్స్య పరిశ్రమలు, పాడి పరిశ్రమాభివృద్ధి, విత్తన సంస్థ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) లేదండి.

2016, ఖరీఫ్‌లో నెలకొని ఉన్న పొడి వాతావరణం కారణంగా తేమ వల్ల ప్రభావితమైన ప్రాంతాలతోపాటు వారం వారీ ఋతుపవన, పంట పరిస్థితుల నివేదికను వ్యవసాయ శాఖ ఈ-మెయిల్ ద్వారా నూనెగింజల అభివృద్ధి (డిఓఒడి), పంటల విభాగాల డైరెక్టరేటుకు క్రమబద్ధంగా సమర్పిస్తున్నది.

ప్రతీ మంగళవారం కేంద్ర ప్రభుత్వం పంట విభాగం, వ్యవసాయ సహకార శాఖ, ఎఫ్.డబ్ల్యు. నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లలో ఋతుపవన, పంట పరిస్థితులను శాఖ నిర్ధారిస్తున్నది.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఇతర సభ్యులమంతా రైతు కుటుంబాల నుండి వచ్చిన వారిమే. లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనేది రొటీన్ ప్రాక్టీస్ క్రింద ఉన్నట్లుగా చెబితే నేనేమి చేయలేను. కానీ, బిఏసీలో నిర్ణయం తీసుకున్న సమయం ప్రకారమే

మాట్లాడుతాను. గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర నుండి అందరం రైతు బిడ్డలమే అయినప్పటికీ రైతు గోస, రాస్తే రామాయణం-వింటే భారతం లాంటిది. నేను అడిగే ప్రశ్నలో మార్కెటింగ్ శాఖకు సంబంధించిన ఎంఎస్పీ విషయం కూడా ఉంది. ఇటీవలి కాలంలో నేను ఖమ్మం మార్కెట్ యార్డ్‌ని మూడు, నాలుగు సందర్భాల్లో సందర్శించడం జరిగింది. రైతులకి గిట్టుబాటు ధర అనేది అందని ద్రాక్షపండులా మారింది. ఉదాహరణకు పెసర్ల ధరను చూసుకుంటే రూ.5,225/- గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ రైతు కేవలం రూ.3,000/-లకు తెగనమ్ముకొన్నటువంటి పరిస్థితి. పాత ఐదువందల నోట్లని కూలీలకు ఇస్తే వాపసు ఇచ్చిన నేపథ్యంలో, బస్తాలు మార్కెట్‌కి తీసుకురావాలంటేనే కష్టంగా ఉంది. ఒక బస్తా మార్కెట్‌కి తీసుకురావాలంటే బస్తాకి రూ.40/- ఖర్చు అవుతుంది. రైతు పెట్టుబడి పెట్టిన ఖర్చుకి, వారు పొందుతున్న కనీస మద్దతు ధరకి జమీన్ ఆస్మాన్ ఫరక్ ఉంది. ఇటువంటి నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరను, కనీస మద్దతు ధరను నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వం అయినప్పటికీ రాష్ట్రాలను సంప్రదించి కనీస మద్దతు ధరను నిర్ణయించాలని ఇటీవల నీతి అయోగ్ తెలియజేసింది. ఇది వాస్తవం. ప్రభుత్వం అన్నింటికీ లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనే సమాధానం చెప్పింది, ఇది దురదృష్టకరం.

కానీ, మొన్న మొన్ననే యాసంగికి నీరు వచ్చిందనుకుంటే, అకస్మాత్తుగా అనుకోకుండా ఆర్థిక వ్యవస్థ మీద ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు undemocraticగా ఒక పిడుగు వేశారు. ఆ విషయం మీద రేపు మాట్లాడుతాను. ఆ పిడుగు నేపథ్యంలో రైతాంగం అల్లాడి పోతున్నారు. ఖమ్మం మార్కెట్‌లో లోకల్ బ్యాంక్ చెక్ ఇస్తారు. ఆ చెక్కులు క్లియర్ కావాలంటే సుమారుగా పది రోజులు పడుతోంది. పత్తికి గానీ ఇతరత్రా వాటికి గిట్టుబాటు ధర రావడం లేదు. మార్కెట్‌లో దళారీ వ్యవస్థ అలానే ఉంది. మార్కెట్ యార్డులో ఉన్నటువంటి అందరు అధికారులు కాదు గానీ, కొందరు అధికారులు అక్కడ ఉన్నటువంటి ప్రైవేటు వ్యాపారస్తులతో చేతులు కలిపి తేమ ఉందనే పేరుతో రైతులకు గిట్టుబాటు ధర వచ్చే దాంట్లో కూడా రెండు, మూడు వందలకు తక్కువగా అమ్ముకునేట్లు చేస్తున్నారు.

వరికి గిట్టుబాటు ధర రూ.3,119/-లు రావలసి ఉండగా, రూ.1470/- ఇస్తున్నారు. ఎ-గ్రేడ్‌కి రూ.8987/- అయితే, రూ.1510/- వస్తుంది. పెసర్లకి రూ.8977/- రావాల్సిన చోట బోనస్‌తో కలిపి రూ.5,225/-లు ఇస్తుంది. ఒకవైపు పెట్టుబడులు విపరీతంగా ఉన్నాయి, నకిలీ విత్తనాల జోరు ఉంది. దానిమీద చర్యలు లేవు. రైతులు మార్కెట్‌కి వస్తే మద్దతు ధర లేకుండా కుదేలు అవుతున్నారు.

నీతి ఆయోగ్ ఇచ్చినటువంటి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కూడా బలపరుస్తూ రైతులు పంట విక్రయించిన వెంటనే వారికి డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి. పంట వేయడానికి ముందే ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలి. ధాన్యం కొనుగోలు కేంద్రంలో డ్రై మెషీన్స్ ఏర్పాటు చేయాలి. వేయింగ్ బ్రిడ్జీలు, టాయ్‌లెట్స్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. క్రయ-విక్రయాల మీద తక్షణమే విజిలెన్స్‌ని ఏర్పాటు చేయండి. గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు చేపట్టాలి. డీమానిటైజేషన్ విషయంలో ఆల్టర్‌నేటీవ్‌గా మొబైల్ ఏటియంలు ఏర్పాటు చేయండి. కొనే వర్తకుడి మీదనే RTGS ఛార్జీలు పడేట్లు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను కాపాడకపోతే, రైతుల ఘోష మాత్రం ఉత్తగా పోదని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వం సరియైన, స్పష్టమైన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి ఆకుల లలిత : (శాసన సభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకు, నా తోటి సభ్యులందరికీ నమస్కారాలు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లా. నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం రాలేదు. యంత్ర లక్ష్మీ క్రింద అందజేస్తున్న ట్రాక్టర్లు కూడా ఎవరికీ అందలేదు. ట్రాక్టర్లు ఇవ్వాలని అడిగితే నియోజకవర్గ ఎమ్మెల్యే సిఫారసు చేస్తేనే అందజేస్తామని అన్నట్లుగా తెలుస్తోంది. అలా కాకుండా ఎవరైతే అర్హత కలిగి ఉన్నారో, వారందరికీ అందజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సకాలంలో రైతులకి విత్తనాలు మరియు క్రిమి సంహారక మందులు అందజేయాలని కోరుతున్నాను. రైతులకి ఏక కాలంలో ఋణమాఫీ జరగకపోవడం వల్ల వారు చాలా కష్టకాలంలో ఉన్నారు. కాబట్టి రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి : (శాసన సభ నియోజక వర్గం) అధ్యక్షా, రెండు, మూడు సంవత్సరాల నుండి రైతుల పాలిట దరిద్ర దేవుడు రైతుల నెత్తి మీద ఉన్నట్లు ఉంది. కానీ, ఈసారి వర్షాలు బాగా పడ్డాయి. అయినప్పటికీ రైతులు వారు పండించిన పంటను మార్కెట్ యార్డుకి తరలించాలంటే రవాణాలో సమస్యలున్నాయి, మార్కెట్ యార్డులో సమస్యలున్నాయి. కానీ ప్రభుత్వమేమో వర్షాలు బాగానే పడ్డాయి కదా, వారి పని వారు చేసుకుంటారు అన్నట్లుగా చూస్తోంది. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో పండిన ఏ కూరగాయలు కూడా బజార్లో తెచ్చి అమ్మడం లేదు. ఎందుకంటే, డీమానిటైజేషన్ మరియు మార్కెట్‌లో indiscipline ఉండడం కారణాలుగా

మారుతున్నాయి. అధ్యక్షా, గత రెండు సంవత్సరాల్లో రెండు, మూడు వేల మంది చనిపోయారు. కానీ, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి ఇక ఈ సంవత్సరం ఎవరూ చనిపోరనే సమయంలో ప్రభుత్వం కొంచెం పాజిటీవ్‌గా పోతే బాగుంటుందనేది నా కోరిక.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇంతకు ముందు మా మిత్రులు చెప్పినట్లుగానే గౌరవ మంత్రివర్యులు వ్యవసాయ రంగంలో చాలా అనుభవం ఉన్న వ్యక్తి. తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమిటంటే, NAM – National Agricultural Marketing వారు మార్కెటింగ్‌లో ఆన్‌లైన్ పద్ధతిని ఏర్పాటు చేశారు. అయితే, ఇందులో ఒక నెల నుంచి సర్వర్ పనిచేయడం లేదు. ఖమ్మంలో గౌరవ సభ్యులు చూసి వచ్చారు. అక్కడే కాదు, మిగిలిన ప్రాంతాలలో కూడా పనిచేయడం లేదు. వీటికి సంబంధించిన సెంట్రల్ సర్వర్ ఢిల్లీలో ఉంటుంది. ఢిల్లీ నుండి దేశంలోని అన్ని మార్కెట్‌లకి కనెక్షన్ ఉంటుంది. ఏ వస్తువు, ఏ రేటుకు, ఎక్కడ నుంచి వస్తోంది, ఏ మార్కెట్ ఎక్కడ ఉంది, నాగపూర్ మార్కెట్ ఏ రకంగా ఉంది, ఖమ్మం మార్కెట్ ఏ విధంగా ఉంది, నిజామాబాద్ మార్కెట్ ఎలా ఉంది. మొదలైన వాటికి సంబంధించి రైతులు ఎక్కడ ఎక్కువ లాభంగా ఉంటే, అక్కడకి తమ సరుకులను పంపించడానికి ఈ వ్యవస్థ ఉంది. కానీ, ఈ వ్యవస్థ దాదాపు ఒక నెలరోజుల నుంచి మూతపడి ఉన్నది. రైతులు ఎక్కడికి వెళ్ళాలి? వీటికి సంబంధించి సంబంధిత మంత్రులు ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అందులో రైతులను ప్రత్తిపంటను వేయకుండా, సోయాబీన్ పంట వేసుకోమని ప్రతి జిల్లాకు వెళ్ళి చెప్పారు. ఇప్పుడు రివర్స్ అయింది.

పత్తికి ప్రభుత్వం నుంచి కానీ, బజార్లో కూడా మంచి ఎంఎస్‌పి ఉంది. కానీ, దురదృష్టం మనకు సోయాబీన్ కొంచెం ఎఫెక్ట్ అయింది. మొన్న వర్షాలు ఎక్కువ పడడం వలన బాన్స్‌వాడ నియోజకవర్గంలో క్వింటాళ్ళ కొద్దీ పంటలు వేసినా, కనీసం రూ.600లకు కూడా ధర పలకలేదు. ప్రభుత్వం నుంచి ఎంఎస్‌పి రావడం లేదు. కనీసం రూ.3,000ల నుంచి రూ.4,000ల వరకు ధర వస్తేనే కానీ, గిట్టుబాటు అవుతుందని, లాభం వస్తుందని రైతులు అంటున్నారు. కానీ, రూ.600లకు కూడా ఎవరూ కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు పండించిన పంటను బి.టి. రోడ్ల పైన, సిమెంటు రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ బస్తాలు పెట్టుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తమకు కూడా ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ విషయాలలో మనకు పార్టీపరంగా ఆలోచనలు కాకుండా, పార్టీలకు అతీతంగా అందరం కలసి రైతులకు మేలు చేసే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో 64 శాతం మంది రైతులున్నారు. వారి బ్రతుకంతా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. కాబట్టి, రైతు బిడ్డలుగా ఉన్నాం కాబట్టి రైతుల విషయంలో మేము చెప్పాం, మీరు చెప్పారని కాకుండా, మనమందరం ఒకటిగా ఉండాలని కోరుతున్నాను.

మీరు రైతులకు మంచి చేయాలని ఛైర్మన్‌గారి ఆధ్వర్యంలో మేము డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే, వ్యవసాయదారులు ఇప్పటికే చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఇప్పటికే నాలుగు పంటలు పోయాయి. వాటిల్లో రెండు రబీ పంటలు రెండు ఖరీఫ్ పంటలు పోయాయి. కనీసం ఈ ఖరీఫ్ పంటలనైనా కాపాడి, వాటికి మద్దతు ధరలు ఇప్పించి, రాబోయే రబీ కాలానికైనా ఋణాలను త్వరితంగా మంజూరు చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మార్కెట్లో సర్వర్ డౌన్ అయిన విషయంలో ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీమతి ఆకుల లలిత, శ్రీ ఎం. రంగారెడ్డి అలాగే శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారులు చెప్పినట్లుగా రాష్ట్రప్రభుత్వం గిట్టుబాటు ధర విషయంలో పర్‌చేజింగ్ సెంటర్స్‌ని పెట్టి కొనిచ్చే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి-(కనీస మద్దతు ధర) ఏ ధరనైతే నిర్ణయిస్తుందో, దానికి కట్టుబడే రాష్ట్రప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఆ ధరకు ఇప్పించే విధంగా ఏర్పాటు చేస్తాము. దానిని నూటికి నూరు శాతం కూడా అమలుచేస్తాము. ఈ రాష్ట్ర వ్యాప్తంగా ప్యాడీ, ప్రత్తి, సోయాబీన్, గ్రీన్ గ్రామ్, బ్లాక్ గ్రామ్ మొదలైన వాటికోసం దాదాపుగా 2,200 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము. ఈ రోజున పాడీ 11,67,727 మెట్రిక్ టన్నులను కొన్నాము.

అలాగే, ప్రత్తి – 1,97,000 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశాము. సోయాబీన్ కూడా కొనుగోలు చేశాము. వీటన్నింటిని కేంద్ర ప్రభుత్వం విధించిన కనీస మద్దతు ధరకు అనుకూలంగానే కొనుగోలు చేయడం జరిగింది. ఎక్కడా వాటిని తక్కువ ధరకు కొనగోలు చేయలేదు. అయితే, ప్రత్తికి సంబంధించి మేము మార్కెట్లో సిసిఐ ద్వారా కొనే దానికంటే ఎక్కువగా ప్రైవేటు వ్యాపారస్తులు కొంటున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ నాడు ప్రత్తి ధర ప్రైవేటు మార్కెట్లోనే ఎక్కువగా ఉంది. బయటనే ధరలు ఎక్కువగా ఉన్నందువల్ల వారు బయటనే ఎక్కువగా అమ్ముకున్నారు. ఏ ఏ జిల్లాలలో ఎంత క్వాంటిటీకి ఏ ధరలకు కొన్నారో వాటిల్లో మాక్సిమమ్, మినిమమ్ అనే వాటికి సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయి. వీటి ప్రకారంగా మార్కెట్లో ప్రత్తి ధర ఎక్కువగా ఉంది కావున ప్రత్తికి సంబంధించి ఎటువంటి సమస్య లేదు.

అధ్యక్షా, పెద్దలు శ్రీ సుధాకర్ రెడ్డి గారు నీతి-అయోగ్‌లో రాష్ట్రాలను సంప్రదించే ధరను నిర్ణయించాలనే సిఫారసు చేసినట్లుగా సూచించారు. వాటిని మేము స్వాగతిస్తున్నాము. కానీ, ఈ విషయమై నేను ప్రత్యక్షంగా రాష్ట్రం తరపున ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రి గారికి లేఖ కూడా ఇచ్చి వచ్చాను. ఏదైతే బిజెపి ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఇప్పుడు గౌరవ ప్రధానమంత్రిగారు ఎవరైతే ఉన్నారో, వారు జార్ఖండ్‌లో ఏదైతే ప్రకటించారో, వాటి ఆధారంగా అంటే ఖర్చులు పోను, అనగా ఉదాహరణకు ఒక క్వింటాలుకు రూ.2,000లు ఖర్చు వస్తే, రూ.3,000లు ఇస్తామని ప్రకటన ఉంది. ఈ విషయాన్ని రెండు, మూడు చోట్ల మాట్లాడారు. వీటిని ఆధారంగా చేసుకునే మ్యానిఫెస్టోలో పెట్టారు. ఖర్చులతోపాటు మిగతా యాభై శాతం కూడా జత చేసి, కనీస మద్దతు ధరను నిర్ణయించాలని చెప్పి, ఒక లేఖను కూడా వారికి అందించడం జరిగింది. కానీ, నీతి-ఆయోగ్‌లో వచ్చినటువంటి సిఫారసును కూడా కేంద్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. ఈ రేట్లకు సంబంధించి మీకు ఒకటి, రెండు ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. పాడీ విషయంలో 'ఏ' గ్రేడ్ ప్యాడీలో గౌరవ ప్రధానమంత్రిగారు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా ఖర్చులన్నీ పోను 50 శాతం జత చేయాలంటే ఏ-గ్రేడ్ ధాన్యం రూ.3,900లు ఉండాలి. కానీ, ప్రకటిచింది రూ.1510 మాత్రమే. బి-గ్రేడ్ ధాన్యం రూ.3,118 ఉండాలి. కానీ, ప్రభుత్వం ప్రకటించి మాత్రం రూ.1270. ఇవన్నీ సిఫారసు చేసినవే.

నీతి-అయోగ్‌లో చెప్పిన ప్రకారంగా అంటే ప్రధాన మంత్రిగారు 50 శాతం జత చేసిన ప్రకారంగా మేము వర్కవుట్ చేసి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర కమిటీకి సిఫారసు చేసింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దీనిని అన్ని రాష్ట్రాలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తే ఇందులో మార్పు రావడానికి అవకాశం ఉంటుంది. కానీ, వీటిల్లో ధరలను నిర్ణయించే అధికారం మాత్రం రాష్ట్రాలకు లేదు. కేవలం కేంద్రానికి మాత్రమే ఉంది. ఈరోజున ప్రధానమంత్రిగా ఉన్న మోదీ గారు అన్న మాట కూడా అదే. ఒకసారి కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు వారన్న మాట కూడా అదే. వారు కూడా మద్దతు ధరను ప్రకటించే అధికారం రాష్ట్రాలకు లేదు, కేంద్రానికే ఉందని ఒకసందర్భంలో చెప్పారు. కాబట్టి, వీటి ప్రకారం మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కు తక్కువ కాకుండా, అన్ని కేంద్రాలలోను పంటలను కొన్నాము. ఎక్కడా ఇబ్బంది లేదు. గౌరవ సభ్యులు గిట్టుబాటు ధర రావడం లేదని చెప్పినట్లుగా, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కంటే తక్కువగా ఉంటే గిట్టుబాటు ధర అని చెప్పవచ్చు. కానీ, ఇవన్నీ ఎక్కువగానే ఉన్నాయి. మినుములు, పెసలు, కందులు, ప్యాడీ, ప్రత్తి, కనీస మద్దతు ధర కంటే మార్కెట్‌లోనే ధరలు ఎక్కువగా ఉన్నాయి.

(అంతరాయం)

అధ్యక్షా, సవాల్‌కి ప్రతి సవాలంటే ఇక్కడ పద్ధతి కాదు. మేము కూడా సవాల్ చేయగలుగుతాము. ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలే ఉన్నాయి. కానీ, రాష్ట్రాలలో వ్యవసాయదారుల యొక్క భవిష్యత్తు మారాలి. వారి అదృష్టం మారాలంటే స్వామినాథన్ కమిటీ సిఫారసు చేసిన గిట్టుబాటు ధర ఇస్తేనే రైతు భవిష్యత్తు మారుతుంది. అంతవరకూ ఇక్కడేదో మూడు వందల క్వింటాళ్ళకో, నాలుగు వందల క్వింటాళ్ళకో కాదు. అధ్యక్షా, దేశంలోని రైతు యొక్క భవిష్యత్తు గురించి నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. అనేకసార్లు ఢిల్లీకి వెళ్ళి వచ్చాను. కనీస మద్దతు ధరను పెంచాలని నేను స్వయంగా ప్రధానమంత్రిగారిని కలిసి ఉత్తరం ఇచ్చి వచ్చాను. నేను పూర్తి సమాచారంతోనే మాట్లాడుతున్నాను. అన్ని వస్తువులు కూడా కనీస మద్దతు ధర కంటే ఎక్కువ రేటుకే మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాము.

**10.40 ఉ.** కేంద్ర ప్రభుత్వం అనాలోచిత చర్య వలన అనేక సంవత్సరాలుగా బి-గ్రేడ్‌లోనే ఉన్నది. ఒక క్వింటాల్‌కి రూ.1,015/-లకు ఎ-గ్రేడ్ దొడ్డు రకం బియ్యం, బి-గ్రేడ్ సన్న రకం బిపిటి బియ్యం రూ.1,470/-లకు కొనాలి. కానీ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైస్ మంత్రి గారు, సివిల్ సప్లైస్ కమిషనర్ గారు, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్ గారు చర్చించి రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు కొనొద్దని, కనీసం క్వింటాకి రూ.1,800/-లకు కొనవలని ఆదేశాలిచ్చారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి చొరవ వల్ల బి-గ్రేడ్ ధర సుమారు రూ.1,470/- ఉన్నప్పటికీ మిల్లుకు చేరవేసి రెండు లక్షల మెట్రిక్ టన్నుల బిపిటి ధాన్యాన్ని రూ.1,800/- లకు కొనే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఎక్కడైనా రైతాంగానికి సమస్య వస్తే స్పందించే మొదటి ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలోని టిఆర్‌యస్ ప్రభుత్వం.

ఈ రోజు రైతులందరూ స్టేట్‌మెంట్ ఇచ్చి, బి-గ్రేడ్ ధర రూ.1,470/- ఉందని, బిపిటి వడ్లు పండించామని, మాకు ధర లేదని వారు చెబితే సమావేశాలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి దానిని రూ.1,800/-లకు కొనే విధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధ్యక్షా. ఎక్కడా కూడా రైతుల విషయంలో చిన్న చూపు చూడలేదు. గౌరవ ఎల్‌పి గారు అన్నట్లుగా మేము రైతులము అధ్యక్షా. రైతులకు నష్టం జరిగేటటువంటి పరిస్థితి ఎప్పుడు కూడా టిఆర్‌యస్ ప్రభుత్వం చేయదు, చేయబోదు.

ఇంతకు ముందు మా సోదరిమణి శ్రీమతి ఆకుల లలిత గారు చెప్పారు. వారికి తెలుసు మన జిల్లాలో ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్ల క్రింద, కొన్ని చోట్ల ప్యాడీ వేశారు. ప్రాజెక్టుల క్రింద మాత్రం నీలు లేక ప్యాడీ వేసుకోలేదు. కాబట్టి ఈ సంవత్సరం కొన్న ధాన్యాన్ని నిజామాబాద్ జిల్లాలో 176 సెంటర్‌లు ఏర్పాటు చేసి రూ.1,95,000 మెట్రిక్ టన్నులు కొనడం జరిగింది. కామారెడ్డి జిల్లాలో 142 సెంటర్‌లు ఏర్పాటు చేసి రూ.1,14,000 మెట్రిక్ టన్నులు కొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ప్రకటించినటువంటి గిట్టుబాటు ధర కంటే ఎక్కువ ఎక్కడా కూడా కొనలేదు. మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉన్నప్పుడు రైతులు అమ్ముకుంటామంటే ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

పెద్దలు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన సూచనల ప్రకారం, రాష్ట్రాలు సిఫారసు చేసినటువంటి దానిని కేంద్రం ఏకపక్షంగా ప్రకటించకుండా అన్ని రాష్ట్రాల మంత్రులను, అధికారులను పిలిపించి వారి సమక్షంలో ఏకగ్రీవంగా ధర నిర్ణయించడం వలన రైతుకు న్యాయం జరుగుతుంది. అనేక సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధర ఏ మాత్రం రైతుకు సరిపోవడం లేదు. అందువల్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం చేసినట్లయితే రైతుకు మేలు జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారు సమయం లేదు. అవసరమనుకుంటే తరువాత వ్యవసాయం మీద చర్చను పెట్టుకుందాం.

### నూతన జిల్లాల్లో నూతన జిల్లా పరిషత్తుల ఏర్పాటు

ప్రశ్న నెం.1389 (3)

శ్రీ వి. భూపాల్‌రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రతిపాదిత కొత్త జిల్లాలలో జిల్లా పరిత్తును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

(ఆ) ప్రతిపాదిత కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు దృష్ట్యా ప్రస్తుత జిల్లా పరిషత్తు ఛైర్మన్ పాత్ర ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) టిఎస్‌పిఆర్ చట్టంలోని 181 (6)వ విభాగంతోపాటు 243 (ఇ) పరిచ్ఛేదం ప్రకారం, ఎన్నుకున్న కాలపరిమితి ముగిసేవరకు జిల్లా ప్రజా పరిషత్తులను కొనసాగించాలి అందువల్ల ప్రస్తుత కాలపరిమితి ముగిసేవరకూ కొత్త జిల్లాలలో కొత్త జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేయాలనే అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

(ఆ)11-10-2016 తేదీగల పిఆర్&ఆర్‌డి (పంచాయతీలు-VII) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.101 ప్రకారం, ప్రస్తుత కాలపరిమితి ముగిసేవరకు జిల్లా ప్రజా పరిషత్తుల అధికార పరిధి అదేవిధంగా ఉంటుంది. అందువల్ల, జెడ్‌పిపి ఛైర్‌పర్సన్ పాత్రలో ఎటువంటి మార్పు ఉండదు.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : (స్థానిక సంస్థలు – మెదక్) అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఒకటవది – నేను మెదక్ జిల్లా లోకల్‌బాడీస్ నుంచి ఎన్నికయ్యాను. ప్రస్తుతం మెదక్ జిల్లా మూడు జిల్లాలుగా ఏర్పడింది కాబట్టి, ఆ మూడు జిల్లాలకు నేను ప్రాతినిధ్యం వహిస్తున్నట్లా? రెండవది – మాకు ఏదైతే బాధ్యత ఇచ్చారో, అభివృద్ధి పనుల గురించి గానీ, ఎమర్జెన్సీ క్రింద ఇచ్చిన సిడియఫ్ గురించి గానీ మేము ఒక్క జిల్లాలోనే ఇవ్వాల లేక మూడు జిల్లాలకు ఇవ్వొచ్చా? దయచేసి క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, జిల్లా ప్రజాపరిషత్‌లో గాని, జడ్‌పిపిలు గాని, ఛైర్‌పర్సన్స్ గాని, యంపిపిలు గాని, జడ్‌పిటిసిలు గాని, యంపిపిలు గాని, సర్పంచ్‌లు గాని ఇప్పటి వరకు వాళ్ల అధికారాల పరిధి ఏదైతే ఉందో, అది యథావిధిగా కొనసాగుతోంది. జడ్‌పిటిసి ఛైర్ పర్సన్ మూడు జిల్లాలకు కలిపి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ఆ జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు. తరువాత ఎన్నికలు జరిగిన సందర్భంలో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రకారం గ్రామ పంచాయతీలు, యంపిటిసిలు, జడ్‌పిటిసిలు అదే ప్రకారం కొనసాగుతారు. నిధులకు సంబంధించి ఎప్పటిలాగే ఇచ్చుకునే వెసులుబాటు ఉంది. ఎలాంటి మార్పు లేదు.

### భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం

ప్రశ్న నెం.1532 (4)

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఖమ్మం జిల్లా మణుగూరు వద్ద భద్రాద్రి (మణుగూరు) థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ) అయితే, జాతీయ హరిత ట్రిబ్యునల్ నుండి అవసరమైన పర్యావరణ అనుమతులను పొందడమయిందా?

(ఇ) సదరు ప్లాంటు ఎప్పటినుండి నిర్వహణలోనికి వస్తుంది?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి తరఫున ఎనర్జీ, షెడ్యూల్డ్‌క్యాస్ట్ డెవలప్‌మెంట్ మంత్రి (శ్రీ జి. జగదీశ్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) పర్యావరణ అనుమతులను పొందడం కోసం దరఖాస్తును 8-4-2016 తేదీన పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు సమర్పించడమయింది. సదరు అనుమతి అందవలసి ఉంది. జాతీయ హరిత ట్రిబ్యునల్ నుండి ఎటువంటి పర్యావరణ అనుమతి పొందవలసిన అవసరం లేదు.

(ఇ) సదరు ప్లాంటును 2017-18 సంవత్సరం నుండి ప్రారంభించడమవుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఇపిసి క్రింద టేకప్ చేసి బిహెచ్ఇఎల్ ద్వారా నిర్మిస్తున్నారు. ఎన్‌జిటిలో ఎవరో ఒకరు విశాఖపట్నంకు సంబంధించిన వారు ఈ ప్లాంటు రావాలి, మా జిల్లా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో పిటిషన్ వేశారు. కాబట్టి గౌరవ మంత్రిగారిని కోరేది, ఎన్‌జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) అనుమతి ఇచ్చిందా అనేది కాకుండా వారు ఇచ్చినటువంటి అబ్జర్వేషన్స్ environment impact assessment, ఎన్విరాన్‌మెంటు మినిస్ట్రీలో ఉన్నటువంటి Appraisal Committee వద్దకు వెళ్లి మీరు కొత్త లైసెన్స్‌లు తెచ్చుకోండి అని చెప్పింది.

భద్రాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంటుకు ఇప్పటివరకు బిహెచ్ఇఎల్‌కి రూ.980 కోట్లు, ల్యాండ్ అక్విజిషన్‌కు రూ.79 కోట్లు మొత్తం రూ.1,059 కోట్లు ఖర్చు పెట్టారు. మీరు పెద్ద ఎత్తున ప్లానింగ్ కమీషన్, ఫైనాన్స్ కమీషన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటి పాలసీ ప్రకారం సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో చేయాలి. ఇప్పుడు ఎందుకు అనుమతులు ఆపారు? ఎందుకు అసెస్‌మెంట్ చేయలేదు? ఇప్పుడు పీరియడ్ అయిపోయింది.

ఆ ప్రాంతంలో 347 మంది యంబిఏ, బిఇలు పూర్తి చేసిన వారు ఉన్నారు. ఆ ప్రాంతంలోని వారికి ఉద్యోగాల కొరకు ప్రభుత్వం ఐటిఐ శిక్షణ ఇప్పిస్తుంది. వారు ఇటీవలే నన్ను కలవడం జరిగింది. వాళ్ల యొక్క భయం ఏమంటే, ఈ ప్లాంటు ఆగి పోయింది, పూర్తవుతుందో, కాదో, మా ఉద్యోగ భద్రతేంది అనే ఆందోళనలో ఉన్నారు. అలాగే అక్కడ పేరంటాల చెరువు క్రింద 900 ఎకరాలలో మూడు రకాల పంటలు పండుతున్న ప్రాంతంలో భూములు కోల్పోయిన వారు ఉన్నారు. పిటిషన్ ఎవరు వేశారు, ఎందుకు వేశారు?

ఎవరు పిటిషన్ వేసి అడ్డుకున్నా సరే... రాష్ట్ర అభివృద్ధి కొరకు మా అందరి సహకారముంటుంది. ఎందుకంటే పవర్ ప్లాంటు ఇచ్చిన వాళ్లం. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వాళ్లం. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రకారం ఈ ప్రాజెక్టు సూపర్ క్రిటికల్‌గా ఉంది. మా సందేహం ఏమిటంటే, దీని గురించి స్పష్టత ఇవ్వండి. జెన్‌కో, ట్రాన్స్‌కోలో అనుభవమున్న ప్రభాకర్‌రావు లాంటి మంచి అధికారులు ఉన్నారు.

I am not disputing, but at the same time there are apprehensions and the Government need to clear those apprehensions. ఈ ప్లాంటు గురించి ఇన్ని నిధులు ఖర్చు పెట్టారు కానీ, India is Bulls అనే ఒక ఆరోపణ ఉంది. సూపర్ క్రిటికల్ అన్నదానిని సబ్ క్రిటికల్‌గా ఎట్లా ఒప్పిస్తారు? గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రి గారిని కలిసి ఒక ఎజెండాలో దీని గురించి ప్రస్తావించడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున ఈ ప్లాంటును నిర్మిస్తున్నారు. ఎప్పటిలోగా అనుమతి వస్తుంది. ఆ ప్రాంత అభివృద్ధి కొరకు, మీరు తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు అన్ని విషయాల గురించి ప్రస్తావించారు. చాలా సంతోషం. ప్రభుత్వం నుంచి ఎక్కడైనా చిన్న పొరపాటు కూడా జరగలేదు. పిటిషన్ వేసిన వారి వెనకాల ఉన్న కుట్ర ఏమిటనేది గౌరవ సభ్యులకు అర్థమైంది. మన తెలంగాణ రాష్ట్రంలో పవర్ పొజిషన్ ఎలా ఉందనేది, గౌరవ సభ్యులకు మరియు మనందరికి కూడా తెలుసు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలి, మన రాష్ట్రాన్ని చీకటి నుండి బయట పడేయాలనే తపనతో మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఆ సందర్భంలో బిహెచ్ఇఎల్‌వారు మమ్మల్ని సంప్రదించి – తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడింది కాబట్టి ఇక్కడ తొందరగా విద్యుత్ ఉత్పత్తి చేసే అవసరముంది కనుక మేము రెండు సంవత్సరాలలోనే ప్లాంటు పూర్తి చేస్తామని, 1080 మెగావాట్లకు సరిపోయే ఎక్కువ విద్యుత్ మా దగ్గర ఉందని, వారు అప్రోచ్ కావడం జరిగింది.

భారత ప్రభుత్వ సంస్థ బిహెచ్ఇఎల్ రెప్యుటేషన్ ఏమిటనేది వారికి తెలుసు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వారితో అన్ని విషయాలు చర్చించిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో కూడా దానికి

సంబంధించి MoEF లకు రాయడం జరిగింది. వారి నుండి అనుమతి వచ్చిన తరువాతనే మన ముఖ్యమంత్రిగారు అప్పటి Environment Minister ప్రకాశ్ జయదేకర్ గారిని కూడా వ్యక్తిగతంగా కలిసి మనకున్నటువంటి అవసరం, దాని ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది. దానికి వారు కూడా 12th Finance Commission లో పూర్తి చేసుకుంటే మంచిదని అన్నారు.

పనులు కూడా వారు చాలా వేగంగా ప్రారంభించారు. అనుకోకుండా దురదృష్టవశాత్తు విశాఖపట్నంకు సంబంధించిన ఎవరో ఒకరిద్దరు, ఖమ్మంలో ఎవరో ఒక అమాయకున్ని పట్టుకొని, అతని పేరు మీద నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేసి స్టే తీసుకురావడం జరిగింది. దానివలన కొంత పనులకు ఆటంకం కలిగి ఆలస్యం జరిగింది. మళ్లీ మన వాదన విన్న తరువాత ఎన్‌జిటి కొన్ని నిబంధనలు పెట్టి, పనులు కొనసాగించుకోవడానికి అనుమతించింది. దాని తర్వాత మనం తీసుకొని మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది.

అలాగే ఎన్‌జిటి కమిటీని అపాయింట్ చేయమని MoEF వారికి చెబితే వారు ఒక కమిటీని అపాయింట్ చేశారు. ఆ కమిటీ వచ్చి ఈ ప్రాంతాన్ని సందర్శించి – లెవలింగ్, గ్రేడింగ్ కోసం క్షేత్రస్థాయి కార్యకలాపాల దృష్ట్యా పునాదుల కోసం భూమి త్రవ్వకం, స్టీల్ కాంక్రీట్ ద్వారా పునాదులు వేయడం జరిగిందని చెప్పారు. అందుకోసం మొత్తం స్థలంలో 1.85 శాతం మేరకు ప్రాంతంలో ఉన్న కొన్ని విద్యుత్ ప్లాంట్ల యూనిట్ల ప్రాజెక్టులు EIA నాణ్యత నిర్ణయించడానికి అడ్డంకులుగా మారవనే విషయాలను ఆ కమిటీ స్పష్టంగా చెప్పడం జరిగింది. స్థలం వద్ద పనులను ప్రారంభించక ముందే EIA ని నిర్వహించడమైందని, ప్రాజెక్టు ఉన్న సదరు ప్రాంతం చిన్నదని తెలియజేసింది. దరిమిల ప్రాజెక్టు ప్రాంతంలో అటవీ ప్రాంతం, నీటి వనరులు, పర్యావరణానికి విఘాతం కలిగించేవి ఏవీ కూడా లేవని, అధ్యయన ప్రాంతంలో జాతీయపార్కులు, అభయరణ్యాలు, కారిడార్‌లు లేవని వారు తెలియజేయడం జరిగింది.

ఈ సంవత్సరం ఆగస్టు 31వ తేదీన పర్యావరణ నాణ్యతను నిర్ణయించే కాలపరిమితి గురించి కమిటీ నిర్వహించడం జరిగింది. దానిద్వారా పర్యావరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. మళ్లీ తొమ్మిదవ తేదీ నాడు నూతన పర్యావరణ కమిటీని వారు ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి నేను ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఆ విషయంలో ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఇంకో నెలరోజుల్లో ఆ కమిటీ కూర్చుంటుంది కాబట్టి దాని ముందుకి మన అప్లికేషన్ వెళ్లే అవకాశముంది.

ఈ మధ్యనే మన గౌరవ ముఖ్యమంత్రిగారు వారిని కలిసినప్పుడు – ఎట్టి పరిస్థితుల్లోను అనుమతి ఇస్తాము, ఎటువంటి ఆందోళన అక్కర లేదు, పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. అక్కడ ఉద్యోగాలు చేసే వారికి గాని, రైతులకు గాని, ఎవరికైనా సరే ఎటువంటి సందేహాలు అక్కర లేదు. ఎక్కడా ఒక రూపాయి కూడా నష్టం జరుగదు. తప్పకుండా అనుకున్న పద్ధతిలో పూర్తి చేసి 2017-2018 సంవత్సరంలోనే ప్లాంటును నిర్వహణలోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఒక నెల రోజుల్లో కమిటీ కూర్చుంటుంది, ఆ కమిటీలో స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాం.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, ఆ కమిటీని ఏర్పాటు చేసేది మన రాష్ట్రప్రభుత్వం కాదు, కేంద్ర ప్రభుత్వం. కూర్చుంటుందని చెప్పడం లేదు. ఒకనెల రోజుల్లో వారు కమిటీని ఏర్పాటు చేస్తే, దాని ముందుకు మన అప్లికేషన్ వెళ్లే అవకాశముందని మాత్రమే చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఒకవైపు 2017-2018 సంవత్సరంలోనే పూర్తి చేస్తామని అంటున్నారు.

**11.00 ఉ.** థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం 4 సంవత్సరాలలో పూర్తి కాదు. 2016వ చివరి సంవత్సరానికి ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తుందని, కరెంట్ ఉత్పత్తి అవుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు తెలిపారు. 2017వ సంవత్సరం కూడా ప్రారంభం అయినది. ఇప్పుడు 2018వ సంవత్సరం నాటికి పూర్తి అవుతుందని అంటున్నారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, LOPగారు మాట్లాడేటప్పుడు కరెక్ట్‌గా మాట్లాడాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు 2016వ సంవత్సరంలో పూర్తి చేస్తామని ఎప్పుడు చెప్పలేదు. 2017, మార్చి కల్లా అని చెప్పారు. BHELవారు కూడా 28 నెలలు అనే చెప్పారు. NGTలో స్టే తీసుకోవడం వల్లనే పని ఆగిందని వారి గౌరవ సభ్యుడే చెప్పడం జరిగింది. వారి సభ్యుడితో మాట్లాడుకొని క్లారిఫికేషన్ తీసుకుంటే మంచిదనేది నా సలహా. ఎందుకంటే LOP గారి పర్మిషన్ తీసుకునే వారి సభ్యులు మాట్లాడతారని నేను అనుకుంటున్నాను. వారిద్దరూ మాట్లాడుకుంటే మంచిది గానీ, వారు అయోమయంలో పడి ప్రభుత్వాన్ని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. ప్రజలను అయోమయంలో పెట్టడం సరైనది కాదు.

## వృద్ధులకు సమీకృత కార్యక్రమం

ప్రశ్ననెం. 1499(5)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం ఎల్.సి.:– గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, మహిళ, శిశు అభ్యుదయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వృద్ధులకోసం సమగ్ర కార్యక్రమాన్ని అమలు చేయడమవుతున్నదా?

(ఆ) అయితే, ఈ పథకం క్రింద చేపడుతున్న సేవా కార్యక్రమాల వివరాలు ఏమిటి?

గౌ.న మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (అ) అవునండీ.

(ఆ) తెలంగాణ రాష్ట్రంలో వృద్ధుల పథకం కోసం సమగ్ర కార్యక్రమం క్రింద చేపడుతున్న సేవా కార్యక్రమాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) ఆహారం, వసతి , సంరక్షణ, వినోద కార్యక్రమాలు మున్నగు వాటిని ఉచితంగా సమకూర్చడానికి వృద్ధాశ్రమాల నిర్వహణ.

(ii) అల్జీమర్స్\డిమెన్షియాతో బాధపడుతున్న వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు.

తెలంగాణ రాష్ట్రంలో, ప్రభుత్వేతర సంస్థలు 13 వృద్ధాశ్రమాలు, ఒక డే కేర్ సెంటర్‌ని నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా సహాయాన్ని పొందుతున్నాయి.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: (శాసన సభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈ రోజు మన ప్రభుత్వం ద్వారా జిల్లాలో వృద్ధాశ్రమాలు నిర్వహించే అవకాశం ఉందా? తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలకు రూ.30,000 కోట్ల పైన ఖర్చు పెడుతున్నాం. ఈ రోజుల్లో పట్టణాలు, గ్రామాలలో కొడుకుల ఆదరణకు నోచుకోని వృద్ధులు ఉన్నటువంటి వాతావరణం మనకు కనిపిస్తుంది. కేంద్రప్రభుత్వ సహాయంతో నిర్వహిస్తున్నటువంటి ఎన్‌జిఓల ద్వారా, మరియు అక్కడక్కడ డబ్బులు తీసుకొని నిర్వహించే వృద్ధాశ్రమాలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వం సహాయంతో రాష్ట్రంలోని జిల్లాలలో ఎక్కడైతే భూములు ఉంటాయో వాటిలో ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేసి, వాటి నిర్వహణ సరిగా ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను.

పాఠశాలల్లో, కళాశాలల్లో మధ్యాహ్న భోజన సదుపాయం క్రింద సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. ఎవరైతే పిల్లల ఆదరణ కోల్పోతున్న తల్లిదండ్రులకు కూడా వృద్ధాశ్రమాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసేవిధంగా జిల్లాకొక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తరువాత నియోజక వర్గాలలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఇప్పటివరకు ఎన్‌జిఓల ద్వారా నడుస్తున్నటువంటి వ్యవస్థలకే సహాయం చేస్తున్నాము. ఇవి లేని జిల్లాలను గుర్తించి, ఆ జిల్లాలలో కూడా ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం నిర్ణయించాం. తప్పకుండా రాబోయే రోజుల్లో వృద్ధాశ్రమాలు లేని జిల్లాలలో ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

## తాండా అభివృద్ధి మండలి స్థాపన

ప్రశ్న నెం. 1490 (6)

శ్రీ సభావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గిరిజనుల అభివృద్ధి కోసం తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలకు ఏమిటి?

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు (శ్రీ సభావత్ రాములు నాయక్):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సభావత్ రాములు నాయక్: (నామినేటెడ్) తండా డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని అడగడం జరిగింది. గ్రామాలకు తండాలు 3 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. గత 60 సంవత్సరాల నుండి తండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవు. గతంలో తెలంగాణ డెవలప్‌మెంట్ బోర్డు ఉండేది. దానికి అమర్‌సింగ్ రాథోడ్ ఛైర్మన్‌గా ఉండేవారు.

ములుగు నియోజకవర్గంలో తండాల మంత్రులు తండాలలోనే ఉంటారు. ఉదాహరణకు కర్ణాటక బార్డర్‌లో ఉన్న నారాయణ్ ఖేడ్ తండాలు ఇప్పటికీ అభివృద్ధి చెందలేదు. ఎస్టీ సబ్‌ప్లాన్‌లో నుంచి కొన్ని నిధులను తండా డెవలప్‌మెంట్ ఏర్పాటు కోసం కేటాయిస్తే, ఆ తండాలు అభివృద్ధికి నోచుకుంటాయి. కర్ణాటక డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా తండాల అభివృద్ధి జరుగుతోంది, అలాగే తెలంగాణలో కూడా తండాల లేదా గిరిజనుల డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తే వారికి మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధికి దోహదం చేసినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

### ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమం

ప్రశ్న నెం. 1448(7)

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో నమోదైన విద్యార్థుల జిల్లావారి, పాఠశాల వారి వివరాలు ఏమిటి?

(ఆ) ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వివిధ తరగతులలో పెరిగిన అడ్మిషన్ల వివరాలేమిటి?

(ఇ) ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులలో ప్రవేశానికి అనుమతిని మంజూరు చేయడమయిందా?

(ఈ) అయితే, ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చేయడమవుతుందా?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (విద్య )(శ్రీ కడియం శ్రీహరి):- (అ) 2016-17 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 31 జిల్లాలలో 20,606 ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ/స్థానిక సంస్థల పాఠశాలలలో 1వ తరగతిలో మొత్తం 2,57,147 మంది విద్యార్థులు నమోదు అయ్యారు. గౌరవ సభ్యులకు నిర్దేశం కోసం జిల్లా వారి, పాఠశాల వారి వివరాలు అపరిమితమైనందున నకలును సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఆ) 2016-17 విద్యా సంవత్సరంలో 4872 ప్రభుత్వ/స్థానిక సంస్థల పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టడం వలన ముఖ్యంగా 1వ తరగతిలో అదనంగా 12,012 అడ్మిషన్లు పెరిగాయి.

(ఇ) & (ఈ) లేదండి. అయితే, 2016-17 విద్యాసంవత్సరం నుండి పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ పంచాయతీలు, సంబంధిత ఉపాధ్యాయుల తీర్మానాల ప్రాతిపదికపై కరీంనగర్ జిల్లలో 1403 ప్రభుత్వ/స్థానికసంస్థల పాఠశాలలలో ప్రీ ప్రైమరీతరగతులను ప్రవేశపెట్టడానికి 20-12-1988 తేదీగల విద్యా శాఖ (నియమ) జి.ఓ.ఎం.ఎస్.నెం.524 ప్రకారం కరీంనగర్ డిఇఓ సమర్ధ అధికారి అయినందున అనుమతిని ఇవ్వడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, దేశంలో, ఏ రాష్ట్రంలో లేనటువంటి రీతిగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా కడియం శ్రీహరి గారు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వలన, ఈ సంవత్సరంలో గణనీయమైనటువంటి ప్రవేశాలు జరిగాయి. ప్రొ.జయశంకర్‌గారి బడిబాట ఉద్యమం ద్వారా అన్ని పాఠశాలల్లో అడ్మిషన్స్ ఎక్కువగా జరగడం వలన పిల్లలకు నాణ్యమైన విద్య లభిస్తుందన్న నమ్మకం ఉంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం చాలా తక్కువగా ఉండేది. ప్రజలందరికీ వాటిమీద నమ్మకం సన్నగిల్లింది. కాబట్టి ఉపముఖ్యమంత్రి తీసుకున్న చర్యల వలన ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగింది.

1వ తరగతి నుండి 5 తరగతి వరకు పిల్లల అడ్మిషన్ బాగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చాం. ఇంగ్లీష్‌మీడియం లేకపోవడం వలన పిల్లలు చేరడం లేదు. కాబట్టి ప్రీ ప్రైమరీ క్లాస్‌ల నుంచి 1వ తరగతి వరకు చేరడానికి, వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పరంగా ప్రారంభించడానికి వీలుందా? లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లల సంఖ్య తగ్గడానికి గల కారణాలను విశ్లేషించడం జరిగింది. ఆ విశ్లేషణలో ప్రధానంగా తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం కావాలని కోరుకుంటున్నారు. అప్పుల పాలైనా సరే పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చేర్పిస్తున్నారు. 'zero' enrolment స్కూల్స్ ఉమ్మడి ఆంధ్రాలో, తెలంగాణలో ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కనీస మౌలికసదుపాయాలు, టీచర్స్ లేకపోవడం, ఇంగ్లీష్ మీడియం లేకపోవడం ఈ కారణాల వలన పిల్లలను చేర్పించడం లేదు. వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 4,872 ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలను 1వ తరగతిని మాత్రమే ప్రారంభించాము. తద్వారా 'zero' enrolment స్కూల్స్ యొక్క సంఖ్యను తగ్గించగలిగాము. గత సంవత్సరంతో పోల్చినప్పుడు 12,012 మంది విద్యార్థులు చేరడం జరిగింది. ప్రీ ప్రైమరీ స్కూల్స్‌ను కూడా ప్రారంభిస్తే బాగుంటుందని అన్నారు. ఆ సూచన చాలా బాగుంది. కరీంనగర్ సిరిసిల్లా నియోజకవర్గాలలో కొన్ని ప్రయోగాలు చేస్తున్నారు.

ప్రభుత్వానికి కొన్ని ఆలోచనలు ఉన్నాయి. అంగన్‌వాడీ సెంటర్స్‌ను కూడా ప్రీ ప్రైమరీ స్కూల్స్‌లోనే పెట్టాలని, అలా చేయడం ద్వారా అంగన్‌వాడీ సెంటర్స్ నుండి ప్రీ ప్రైమరీ స్కూల్స్‌కు పిల్లలు రావడం జరుగుతుందనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ పరంగా అన్ని ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటాము.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

ప్రశ్న నెం. 1497 (8)

సర్వశ్రీ డా.మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డి. రాజేశ్వర్‌రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

ఇ) లబ్ధి పొందబోయే విద్యార్థుల సంఖ్య, ఖర్చు చేసిన వ్యయం ఎంత?

ఈ) ఎప్పటిలోగా సదరు పథకాన్ని అమలుపర్చడం అవుతుంది?

గౌరవ ఉప ముఖ్యమంత్రి (విద్య)
(శ్రీ కడియం శ్రీహరి)

అ,ఆ &ఇ) ఈ అంశం పరిశీలలో ఉంది.

ఈ) మొత్తం 1,73,296 మంది విద్యార్థులు లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఎటువంటి వ్యయం చేయలేదు.

డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి: (నామినేటెడ్) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినట్లైతే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి రాష్ట్రం అవుతుంది. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా జూనియర్ కాలేజీలు కళకళలాడుతున్నాయి. చేపట్టే విద్యాభివృద్ధి పథకాలను చూసి చాలా మంది ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారు. 2014వ సంవత్సరంతో పోల్చిచూసినట్లైతే వంద శాతం అడ్మిషన్స్ పెరిగాయి.

మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టేముందు అన్ని పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలున్నాయా? ఇప్పటివరకు 1 నుండి 8 తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉంది. 11, 12 తరగతుల వారికి పెట్టే ఉద్దేశ్యం ఉంది. మధ్యలో 9,10 తరగతుల వారికి ఈ పథకం అమలు చేసే ఉద్దేశ్యం ఉందా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: గతంలో మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో వాటికి RIDF నుండి రూ.120 కోట్లు భవనాల కొరకు మంజూరు చేసాము. జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు సప్లై చేస్తున్నాము. దానితోపాటు 11, 12 తరగతుల వారికి మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1467, 1587 సభ్యుల కోరికమేరకు వాయిదా వేయడమైనది.

11.00
11.20
ఉ.

II. సభా కార్యక్రమం

1. ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎంతో మంది అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. జూనియర్ లెక్చరర్లు దాదాపు 3800 మంది, డిగ్రీ కళాశాలలో 800 మంది వరకు కాంట్రాక్ట్ బేసిస్ మీద విధులు నిర్వర్తిస్తున్నారు. 2013వ సంవత్సరంలో వారికి సముచితమైనటువంటి వేతనం అందజేయాలనే ఉద్దేశ్యంతో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ.యం.యస్.నెం.3 ద్వారా ఆ యా లెక్చరర్లు పనిచేస్తున్న పోస్టులకి అనుగుణంగా వారికి ఆ పోస్టుకు తగిన పే స్కేల్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ అధ్యాపకులు తమకు అందవలసిన పే స్కేళ్ల గురించి ఇప్పటికీ విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. 10వ పిఆర్‌సి అమలులోకి వచ్చిన తరువాత వారికి కనీస వేతనం చెల్లించాలని చాలా రోజుల నుండి వారు పోరాటం చేస్తున్నారు.

కాబట్టి ఈ విషయంలో సముచితమైన ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

2. వాయిదా ప్రతిపాదన

మిస్టర్ ఛైర్మన్: రూ.500/- మరియు రూ.1.000/- నోట్ల రద్దు చేయబడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారు తమ అవసరాలకు గాను బ్యాంకు ఖాతాల నుండిగాని, ఎటియంల ద్వారా గాని నగదు పొందలేకపోతున్నారని, ఆ ప్రయత్నంలో కొందరు వృద్ధులు, మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రాణాలు పోగొట్టుకోవడం కూడా జరిగిందని, అటువంటి అభాగ్యుల పట్ల సంతాపం ప్రకటించడం కొరకు సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

III. PAPERS LAID ON THE TABLE

1. A copy of the Telangana (Transfer of pending Cases of State of Telangana from the A.P. Administrative Tribunal to High Court of Judicature at Hyderabad) Ordinance, 2016 (Telangana Ordinance No.5 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

2. A copy of the Telangana Districts (Formation( (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.6 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

3. A copy of the Karimnagar (Metropolitan Area) Police Ordinance, 2016 (Telangana Ordinance No.7 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

4. A copy of the Nizamabad (Metropolitan Area) Police Ordinance, 2016 (Telangana Ordinance No.8 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

5. A copy of the Ramagundam (Metropolitan Area) Police Ordinance, 2016 (Telangana Ordinance No.9 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

6. A copy of the Siddipet (Metropolitan Area) Police Ordinance, 2016 (Telangana Ordinance No.10 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

7. A copy of the Telangana Commission for Backwad Classes (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.11 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

8. A copy of the Notification issued in G.O. Ms. No. 11, M.A. & U.D. (UBS) Department, Dt. 5.1.2016 and published in Extraordinary Gazette Dt. 5.1.2016 on the Scheme of Street Vending in Telangana, as required under sub-section (4) of Section 36 of Street Vendors (Protection of Livelihood and Regulation of Street Vending) Act, 2014.

MR. CHAIRMAN: Item No.III -

## IV. PAPERS PLACED ON THE TABLE

A copy of the report on the decisions of the Business advisory Committee taken at its meeting held on 15th December, 2016.

టీ విరామం కొరకు సభను 15 నిముషాలపాటు వాయిదా వేయడమైనది.

(Then the House adjourned for Tea-break at 11.22 P..M.)

12.00 మ. (తేనీటి విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.00 గంటలకు పునఃప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

MR. CHAIRMAN: Now, Short Discussion on Power. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై స్వల్ప వ్యవధి చర్చకి సంబంధించి గౌరవ ఇంధన శాఖామాత్యులు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

## V. లఘు చర్చ :

## రాష్ట్రంలో విద్యుత్తు స్థితి గురించి

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజున్న విద్యుత్ పరిస్థితిపై చర్చ ప్రారంభించడానికి మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అంధకారాన్ని పారద్రోలి నిరంతరాయంగా ఇరవై నాలుగు గంటలూ విద్యుత్ అందించడంలో విజయం సాధించినందుకు జెన్కో, ట్రాన్స్‌కో, పంపిణీ వ్యవస్థల సిబ్బందిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, వారందరికీ కూడా నా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ చర్చని ప్రారంభిస్తున్నాను. అదే సందర్భంలో నేను ఇంకొక విషయాన్ని కూడా సభకి తెలియజేయదలుచుకున్నాను. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే ఈ విజయాన్ని సాధించినందుకు, దానికి గుర్తింపుగా ఏ కార్మికులైతే, ఏ ఉద్యోగులైతే వారి ప్రాణాలను రిస్కుగా పెట్టి ఈ ఫలితాన్ని సాధించారో వాళ్లందరూ కూడా అవుట్‌సోర్సింగ్ పేరు మీద ఉద్యోగ భద్రత లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో, వాళ్ల కృషికి గుర్తింపుగా గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి, దాదాపు 20వేల మందికి పైగా అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకున్నారని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇప్పటికే 1175 మంది కాంట్రాక్టు జెఎల్ఎంల సేవలను క్రమబద్ధీకరించడం కోసం ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీ చేయడమైంది.

మనకి తెలుసు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజున ఉన్న పరిస్థితి ఏమిటో! అప్పటికే మనల్ని ఏపద్ధతిలో భయపెట్టించారో, రాష్ట్రం వస్తే ఏమి జరుగుతుందోనని చాలా మంది ఎటువంటి భయాందోళనలో ఉన్నారో మనకి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజున, 2700 ఎండబ్ల్యు పీక్ డిమాండ్ కొరత, గృహ, ఇతర వినియోగదారులకు 4-8 గంటల లోడ్ రిలీఫ్, పరిశ్రమలకు 2 రోజుల పవర్ హాలిడేను ఇవ్వడం జరిగింది. ఇదివరకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినందున, డిమాండును అంచనావేయడంలో సరియైన ప్రణాళిక లేకపోవడం, ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వం 1559 ఎండబ్ల్యు విద్యుత్తును నాన్ షెడ్యూలింగ్ చేయకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రం భారీ లోటును వారసత్వంగా పొందడం తీవ్ర విద్యుత్తు కొరతకు దారి తీసింది.

రాష్ట్రవిభజన తర్వాత దిగువ పేర్కొన్న అనేక చర్యలను విద్యుత్తు సంస్థలు చేపట్టడం జరిగింది.

- 16.83 శాతం నుండి 15.98 శాతం వరకు టి & డి నష్టాలను తగ్గించడం జరిగింది.
- వంతుల వారీగా లోడ్‌ని రోజులోని 24 గంటలు చేపట్టడం.
- టిఎస్ జెన్‌కో ప్లాంట్ల ద్వారా ఉత్పత్తిని పెంచడం.
- స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకోవడం.
- ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు.

పై చర్యల కారణంగా రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పరిస్థితులలో చెప్పుకోదగ్గ పెరుగుదల ఏర్పడింది. ఏదేని వినియోగదారుల కేటగిరీకి సంబంధించి రాష్ట్రంలో 20-11-2014 తేదీ నుండి ఎటువంటి లోడు రిలీఫ్ లేకుండా వినియోగదారులందరికి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడమవుతున్నది. కాబట్టి ఎక్కడా కూడా ఎటువంటి కంప్లెయింట్ లేదని తెలియజేస్తున్నాను.

❖ దరిమిలా, 600 ఎం డబ్ల్యు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు, 1200 ఎండబ్ల్యు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్లాంటు, 240 ఎండబ్ల్యు జూరాల ప్రాజెక్టు, 30 ఎం.డబ్ల్యు పులిచింతల ప్రాజెక్టులను ప్రారంభించి, 313 ఎండబ్ల్యు సౌర విద్యుత్తు, 99 ఎం.డబ్ల్యు పవన విద్యుత్తును గ్రిడ్‌కు జత చేయడం వల్ల రాష్ట్రంలో సంతృప్తికరంగా విద్యుత్తు సరఫరాను నిర్వహించడమవుతున్నది.

❖ వ్యవసాయాన్ని మినహాయించి అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారులకు 24 గంటల విద్యుత్తు సరఫరాను విస్తరించడమవుతున్నది.

❖ వ్యవసాయ వినియోగదారులకు 9 గంటల 3 ఫేజ్ సరఫరాను విస్తరించడమవుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈమధ్యన రెవ్యూ చేసి ఏవైతే వ్యవసాయ కనెక్షన్స్ పెండింగులో ఉన్నాయో అవి ఎట్టిపరిస్థితుల్లో జీరోకి రావాలని, అడిగినవారికివెంటనే కనెక్షన్స్ ఇవ్వాలని , ఆగడానికి వీలు లేదని, వెంటనే చర్యలు తీసుకోమని ఆదేశించారు.

❖ గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించినట్లుగా 2017 మే నాటికి పెండింగులో ఉన్న 94735 వ్యవసాయ కనెక్షన్లను విడుదల చేయడమవుతుంది. కొత్తగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

❖ రాబోయే రబీ కాలంలో 9500 ఎండబ్ల్యు పీక్ డిమాండ్‌ను తీర్చడానికి ట్రాన్స్‌మిషన్, పంపిణీ వ్యవస్థను సంసిద్ధం చేయడమవుతుంది. ఇందుకోసం ట్రాన్స్‌మిషన్, పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చడానికి రూ.2394 కోట్లను పెట్టుబడిగా పెట్టడం జరిగింది.

❖ రాష్ట్రంలో 283 ఇహెచ్‌టి సబ్‌స్టేషన్లు, 2536 33/11 కెవి సబ్‌స్టేషన్లు, 597561 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం అన్ని సబ్‌స్టేషన్లు, లైన్లు, పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను నిర్వహించడమవుతున్నది. 188 ఎస్‌పిఎం షెడ్లులన్నింటిలో 4 శాతం పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల రోలింగ్ స్టాక్ లభ్యంగా ఉంది. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ల పునఃస్థాపన కోసం రైతుల ఆందోళనలు చేసినప్పటికీ జరిగే జాప్యాల వల్ల పంటలు నష్టపోయే పరిస్థితి ఉండేది. అయితే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టణ ప్రాంతాలలో 6 గంటలలోపు, గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలలోపు ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం జరుగుతున్నది. సరియైన నిర్వహణతో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను కూడా 30 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం జరిగింది.

❖ రాష్ట్రంలోని 2 డిస్కాంలలో ప్రస్తుతం 1,31,19,902 మంది వినియోగదారులున్నారు. 21 లక్షల వ్యవసాయ వినియోగదారులు దాదాపు 25 శాతం ఇంధనాన్ని వినియోగించడమవుతుంది. వినియోగదారుల ఏదేని విభాగం ప్రత్యేకించి వ్యవసాయ రంగం నుండి ఎటువంటి ఆందోళనలు లేవని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను.

❖రాష్ట్రంలోని వ్యవసాయ, పెరుగుతున్న డిమాండును తీర్చడానికి వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తు సరఫరాను అందించడానికి 6989 ఎంవిఏ ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాన్ని 132 కెవి, 220 కెవి స్థాయిలో పెంచడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 50 ఇహెచ్‌టి సబ్‌స్టేషన్లు, 381 33/11 కెవి సబ్‌స్టేషన్లు, 1,28,884 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించడమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవస్థకు 1798 సర్క్యూట్ కిలోమీటర్ (సికెఎం) ఇహెచ్‌టి లైన్లు, 29954 సికెఎంల పంపిణీ లైన్లను జత చేయడమైంది. పై చర్యల వల్ల రాష్ట్రంలో సంతృప్తికరమైన విద్యుత్తు సరఫరాను నిర్వహించడమవుతున్నది.

❖ మణుగూరు, కొత్తగూడెం, దామరచర్ల వద్ద రూ.37600 కోట్ల పెట్టుబడితో 5880 మెగావాట్ థర్మల్ సామర్థ్యాన్ని టిఎస్ జెన్‌కో జత చేస్తుంది. ఇందుకోసం ఆర్థిక ముగింపును కూడా సాధించడమైంది.

❖ రామగుండం వద్ద మొదటి దశలో 2X800ల ఎండబ్ల్యులను ఎన్‌టిపిసి చేపడుతున్నది. ఇదివరకే పనిని ప్రారంభించడమైంది.

❖ తదుపరి, 2017-18 నాటికి 2215 ఎండబ్ల్యు సౌర విద్యుత్తును ప్రారంభించడమవుతుంది.

❖ ప్రభుత్వం రూపొందించిన ఎత్తిపోతల సాగునీటి పథకాలకు నీలు కల్పించడానికి దాదాపు 7500 ఎం డబ్ల్యు విద్యుత్తు అదనపు లోడు అవసరతను తీర్చడానికి ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను తదుపరి పెంచడమవుతున్నది.

❖ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో అదనపు లోడును తీర్చడానికి రూ.42,000 కోట్ల పెట్టుబడితో 400 కెవి సబ్‌స్టేషన్లు 18, 220 కెవి సబ్‌స్టేషన్లు 34, 132 కెవి సబ్‌స్టేషన్లు 90, 33/11 కెవి సబ్‌స్టేషన్లు 937తో అవసరమైన ట్రాన్స్‌మిషన్, పంపిణీ లైన్లతో రాష్ట్రంలోని ట్రాన్స్‌మిషన్, పంపిణీ నెట్‌వర్క్‌ను పటిష్టపర్చడమవుతున్నది.

❖ ట్రాన్స్‌మిషన్, పంపిణీని పటిష్టపర్చడం, ప్రభుత్వ సానుకూల పారిశ్రామిక విధానాలతో పీక్ డిమాండ్‌లో భారీ పెరుగుదల నమోదైంది. 09-09-2016 తేదీన 8284 ఎండబ్ల్యు పీక్ డిమాండుకి రాష్ట్ర గ్రిడ్ చేరిందని తమరి ద్వారా సభకి తెలియజేస్తున్నాను. ఈ రబీ కాలానికి దాదాపు 9500 ఎం డబ్ల్యుకి చేరుతుందని ఆశించడమైంది. ఇందుకోసం సంస్థలు ఇదివరకే సన్నద్ధమయ్యాయి.

❖ సంస్థల నిర్వహణ మీద మనం ఇప్పటికే దేశంలోనే ఒక మంచిపేరు తెచ్చుకున్నాం.దాన్ని ప్రశంసిస్తూ సంవత్సరం ఒక్కింటికి రూ.200 కోట్ల వడ్డీ లబ్ధిని చేకూరుస్తూ ఆర్ఈసి, పిఎఫ్‌సి వడ్డీ రేట్లను 12 శాతం నుండి 9.95 శాతానికి తగ్గించడం జరిగింది.

❖ వ్యవసాయం, ఇతర సబ్సిడీ కేటగిరీలకు ఉచిత విద్యుత్తును సమకూర్చడం కోసం విద్యుత్తు రంగానికి రూ.4584.50 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విస్తరిస్తున్నది.

❖ మండలాలలో ఎ.ఇ.లు లేరని ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని పారదర్శక విధానంలో విద్యుత్తు సంస్థలు 987 మంది సహాయక ఇంజనీర్లను రిక్రూట్ చేయడం జరిగింది. సంస్థలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని విలీనం చేసుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించారు.

❖ ప్రభుత్వం తీసుకున్న టిఎస్-ఐ పాస్ వంటి విధాన నిర్ణయాలు, ఇతర చర్యల వల్ల నేడు ప్రపంచమంతా తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తోంది. ప్రత్యేకించి హైదరాబాదుపై ప్రత్యేక దృష్టికేంద్రీకరించి ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో ఒక్క నిముషం కూడా కరెంటు పోకుండా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం జట నగరాలలో నిరంతర విద్యుత్తు సరఫరాను నిర్వహించడానికి, సబ్‌స్టేషన్లను అంతర్గతంగా అనుసంధానించడానికి 142 సికెఎంల 400 కెవి లైన్ల ఏర్పాటు, నగరం చుట్టు 220 కెవి 6 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా జిహెచ్ఎంసి ప్రాంతం చుట్టూర 400 కెవి రింగు వ్యవస్థను ఏర్పాటు చేయడమైంది.

❖ వాస్తవ ప్రాతిపదికన అంతరాయాలను పర్యవేక్షించడానికి పర్యవేక్షక నియంత్రణ, సమాచార సేకరణ కేంద్రాన్ని (ఎస్‌సిఎడిఎ) ప్రారంభించి హైదరాబాద్‌లోని 228 సబ్‌స్టేషన్లలో 25 సబ్‌స్టేషన్లను ఏకీకృతం చేయడమైంది, మిగిలిన వాటిని 6 నెలలలోపు ఏకీకృతం చేయడమవుతుంది.

❖ ఈ క్రింది సౌకర్యాలతో మెరుగైన వినియోగ సేవల కోసం డిస్కాంలు ఒక మొబైల్ ఆప్‌ను అభివృద్ధి చేయడం జరిగింది.

1. బిల్లు మొత్తాన్ని తెలుసుకోవడం
2. బిల్లింగ్ చరిత్ర
3. బిల్లు చెల్లింపు
4. ఏవేని అంతరాయాలు ఉంటే, ఫిర్యాదులను దాఖలు చేయడం
5. ఔటేజ్‌లు, ఫిర్యాదులపై సమాచారం
6. నూతన సేవల పరిస్థితి
7. ఇంధన పొదుపు

రాష్ట్రంలో అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన, పరిమాణాత్మక, ఆధారపడదగ్గ విద్యుత్తును సమకూర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పవర్‌కి సంబంధించిన ఈ షార్ట్ డిస్కషన్‌లో ఇప్పటికే మంత్రివర్యులు హౌస్‌లో అన్ని అంశాలను వివరంగా తెలియజేశారు. మొదట మాట్లాడిన విషయాలపై నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా జెన్కో, ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్స్‌కి చెందిన అధికారులు కానీ, టెక్నికల్ ఇంజినీర్స్ కానీ, అందరూ కూడా యూనిటీగా ఉండి, నూతనంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో పవర్ పరిస్థితిని బాగు చేయడానికి కృషి చేశారని మంత్రిగారు చెప్పారు. ఆవిషయంలో మేము కూడా వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాం . మాకు కూడా ఆ

వ్యవస్థ మీద నమ్మకం ఉంది. గత చరిత్ర మీకు తెలియంది కాదు. అధికారులకు కూడా తెలుసు.

12.20 ప.ఇప్పుడున్నటువంటి అధికారులు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పని చేసిన వారే. కాబట్టి ఆ అధికారులు బాగా పని చేస్తారనే నమ్మకం మాకు కూడా ఉంది. అందుకని ఆ విషయంలో మాకు ఎలాంటి విభేదాలు లేవు. కానీ, ఒక మాట తెలియజేసేదేమంటే, 2004వ సంవత్సరపు చరిత్ర చూసినప్పుడు జెన్‌కో, ట్రాన్స్‌కో మూసేసే సమయం వచ్చింది. అంతకుముందు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నటువంటి తొమ్మిది సంవత్సరాల కాలంలో విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అన్ని ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరం నుండీ అప్పుడున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మరియు విద్యుత్ మంత్రిగా నేను కలిసి ఏ ఒక్క ప్లాంటును కూడా ప్రైవేటుకి ఇవ్వకుండా ఈరోజు 6000మెగావాట్ల పవర్ ఉండేట్లు చేశామంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలనే చెప్పుకోవచ్చు. అప్పుడు విద్యుత్ కొరత ఉందని తెలిసి కూడా ప్రైవేటు రంగానికి అప్పగించకూడదని జెన్‌కో ద్వారానే విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో రామగుండంలో గానీ, కొత్తగూడెంలో గానీ, ఉమ్మడి రాష్ట్రంలోని కడప జిల్లాలో, నెల్లూరులో గానీ ఎన్ని ప్లాంట్లు ఉన్నాయో దాదాపు వాటన్నింటినీ జెన్‌కో ద్వారానే మొదలు పెట్టడం జరిగింది. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీదే.

అలాగే గౌరవ మంత్రివర్యులు వ్యవసాయ విషయం గానీ, పంపుసెట్ల విషయం గురించి చెప్పారు. మేము విద్యుత్ కొరత ఉందని డిస్‌ప్యూట్ చేయడం లేదు. 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, దానికి మేము అభినందిస్తున్నాము. మంచిపని చేస్తే, మంచిపని చేశారని చెప్పాలి, చేయలేకపోతే చేయలేదని చెప్పాలి. ఎందుకంటే దేశాన్ని దాదాపు 60 సంవత్సరాలు పాలించిన వారిమి కాబట్టి, ఏదీ కూడా గాలికి మాట్లాడం. మాట్లాడకూడదు కూడా.

2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు అన్ని జెన్‌కో ద్వారానే చేయాలని ఇక్కడ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడు దేశవ్యాప్తంగా 55,000మెగావాట్ల విద్యుత్ కొరత ఉన్నప్పుడు యుపిఏ-1 హయాంలో ఒక హైపవర్ కమిటీ వేశారు. ఆ కమిటీలో సభ్యుడిగా మన రాష్ట్రం తరఫున విద్యుత్ మంత్రిగా నేను ఉన్నాను. ఆ హైపవర్ కమిటీ 1,55,000మెగావాట్ల విద్యుత్‌కి సంబంధించిన ప్రాజెక్టులకి క్లియరెన్స్ ఇచ్చింది. దానివలన ఇప్పుడు దాదాపు 1,11,000మెగావాట్ల విద్యుత్ దేశ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. అప్పుడున్న 55,000మెగావాట్ల కొరత ఉన్నప్పటికీ ఇప్పుడు 1,11,000మెగావాట్ల విద్యుత్ రావడంతో మిగులు విద్యుత్ చాలా ఉంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా విద్యుత్ ఎక్కడ కావాలంటే, అక్కడ అందుబాటులో ఉంది. 2004వ సంవత్సరం కాలంలో ఒక యూనిట్‌కి రూ.14/- పెడదామన్నా కూడా ఎక్కడా విద్యుత్ అందుబాటులో లేదు. ఆ విషయం ఇప్పుడున్న అధికారి శ్రీ డి.ప్రభాకర్ రావు గారికి తెలుసు. ఎందుకంటే అప్పుడు దేశ వ్యాప్తంగా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల్లో విద్యుత్ కొరత ఉండేది. మహారాష్ట్రాలో 5వేల మెగావాట్ల విద్యుత్ కొరత ఉండేది. యుపిఏ-1 & 2 కాంగ్రెస్ హయాంలో 1,55,000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి డిజైన్ చేస్తే, ఈరోజు దేశ వ్యాప్తంగా 1,11,000మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది.

ఇప్పుడు మంత్రిగారు చెప్పినటువంటి కాకతీయ విద్యుత్ ప్లాంట్‌కి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే foundation వేయడం జరిగింది. కాకతీయ-2లో 600మెగావాట్ల ప్లాంటుకి మేమే foundation వేయడం జరిగింది. అది 2016లో కమీషన్ అయింది, అది మాదే. అయితే ప్రభుత్వాలు వస్తూనే ఉంటాయి, పోతూనే ఉంటాయి. నిన్న మేము ఉన్నాము, ఈరోజు మీరున్నారు, రేపు ఇంకొకరు కావచ్చు. కాబట్టి, గతంలో పని చేసిన వారిని కూడా అప్పుడప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. ఇది ఎవరి వ్యూహం, అప్పుడు ఎంత బాగా డిజైన్ చేశారనేది చూడాలి.

మంచిర్యాలలో చేపడుతున్న రెండు 600మెగావాట్ల ప్లాంట్లని మేమే ప్రారంభించాము. అవి 2014వరకు పూర్తి కావాల్సి ఉంది. కానీ, కొద్దిగా ఆలస్యం అయింది. 2016లో ఈ 1200మెగావాట్లు వచ్చాయి. కాకతీయ 600 మెగావాట్లు ఈ 1200మెగావాట్లు కలుపుకొంటే, 1800మెగావాట్లు అయింది. 240మెగావాట్ల జూరాల ప్లాంటు ఇప్పుడు 330మెగావాట్లు చేశారు. అదీ మా హయాంలోనే ప్రారంభించడం జరిగింది. ఈరోజు 21,000మెగావాట్ల విద్యుత్ మీకు అందుబాటులోకి వచ్చిందంటే అప్పుడు యుపిఏ ప్రభుత్వం చేసిన వ్యూహంలో భాగమే.

[illegible]

[illegible]

అందుకని మేము ప్రభుత్వాన్ని అడగదలచుకుంది ఏమంటే, భద్రాద్రి ప్రాజెక్టుని 25 మాసాల్లో తీసుకువస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికే 30 మాసాలు అయింది. ఎక్కడి గొంగళి అక్కడనే ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి వస్తుందా, రాదా తెలియదు. దానిమీద ఇప్పటికే 1100కోట్లు ఖర్చు చేసి ఉన్నారు.

మీరు ఎంత స్పీడ్ చేసినా కూడా, టర్బైన్ సిద్ధంగా ఉన్నా కూడా ఒక్క విద్యుత్ కేంద్రం పూర్తి కావాలంటే కనీసం నాలుగు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు పడుతోంది. తొందరగా కావాలని పాత టెక్నాలజీ తీసుకొచ్చారు. ప్రభుత్వానికి తెలుసు మంచిర్యాల, జైపూర్‌లో 600, 600మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను తీసుకువచ్చాం, కృష్ణపట్నంలో 800x2=1600MW విద్యుత్ ప్లాంట్‌ని తీసుకువచ్చాం. అప్పటికే 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు తీసుకువచ్చాం. తెలంగాణలో 600మెగావాట్ల ప్లాంట్‌ని తీసుకువచ్చినప్పటికీ, ఇప్పుడు 270మెగావాట్ల ప్లాంట్‌కి ప్రభుత్వం ఎందుకు పోయిందో అర్థం కావడం లేదు. 270మెగావాట్ల ప్లాంట్ మనకి వయబుల్ కాదు. సూపర్ క్రిటికల్ కాకుండా సబ్ సూపర్ క్రిటికల్‌కి పోవడం వల్ల లాంగ్‌రన్‌లో మీకు లాసెస్ వస్తాయి. ఎందుకంటే, ఫ్యూయల్‌లో గానీ, రికరింగ్ ఛార్జెస్‌లో గానీ ఇబ్బందులు వస్తాయి.

మొన్ననే డిప్యూటీ సీఎల్‌పి లీడర్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు భద్రాద్రి వెళ్లి వచ్చారు. కానీ, అక్కడా ఏమీ పని జరగడం లేదు. 25 మాసాల్లో వస్తుందని చెప్పినప్పటికీ, ఇప్పటికే 30 మాసాలు అయిపోయింది. కానీ, ఇంకా ప్రభుత్వం 2018మొదట్లో పూర్తి అవుతుందని చెబుతున్నారు. కనీసం 36మాసాల నుండి 40మాసాల్లో ఏ విద్యుత్ ప్లాంటు కూడా పూర్తి కాలేదు. కాదు కూడా. సాంకేతికంగా అది సాధ్యం కాదు. కాబట్టి వాస్తవాలు గమనించండి.

రాబోయే రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టుకి దాదాపు 6వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. హైదరాబాద్ మెట్రో రైలు వస్తుంది, దానికి 6వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. అలాగే మన రాష్ట్రంలో ఎత్తి పోతల పథకాలు వస్తున్నాయి, వాటికి దాదాపు రెండు నుండి మూడు వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. వీటన్నింటికీ కలిపి అదనంగా దాదాపు 14వేల నుండి 15వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన 30 మాసాల కాలంలో మీరు వేసిన ఫౌండేషన్‌లో సింగిల్ మెగావాట్ విద్యుత్ కూడా థర్మల్‌లో గానీ, హైడ్రోలో గానీ పెరగలేదు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు వస్తుంటాయి. మీరు వేసిన పౌండేషన్‌లో తదుపరి ఇంకో ప్రభుత్వం వచ్చి వారు అది మేమే చేశామంటే కాదు.

మేము పౌండేషన్ చేశాం, మేం ఇనాగరేట్ చేశాం, అది వచ్చింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం పౌండేషన్ వేసిన 1800మెగావాట్ల భద్రాద్రి ప్లాంట్‌లో ఎక్కడిగొంగళి అక్కడనే ఉంది. యాదాద్రి ప్లాంట్‌కి మొన్ననే పబ్లిక్ హియరింగ్ జరిగింది. ఇంకా అనుమతులు ఏమీ రాలేదు. అది కూడా ఎలాగూ నాలుగైదు సంవత్సరాల్లో రాదు. ఐదు సంవత్సరాలంటే దాదాపు 60 మాసాలు కావాలి.

అలాగే చత్తీస్‌ఘడ్ నుండి 1000మెగావాట్ల విద్యుత్ తీసుకువస్తామని చెప్పింది ప్రభుత్వం. దానికి సంబంధించిన గ్రిడ్ పనులు కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి అది త్వరలో రావచ్చు. కానీ చత్తీస్‌ఘడ్‌తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాల పత్రాలు సమర్పించలేదు. చత్తీస్‌ఘడ్‌తో విద్యుత్ కొనుగోలు ఏ రేటుతో ఎన్ని సంవత్సరాలు ఒప్పందం చేసుకున్నారో తెలియదు. ఎందుకంటే చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఈఆర్‌సి సమర్పించిన రేటు ఒకటుంది. మన ప్రభుత్వం చెబుతున్న రేటు ఇంకొకటుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో మన రాష్ట్రం చేసుకున్న ఒప్పంద పత్రాలు ఏమైనా ఉంటే వాటిని మాకు అందజేయండి. ఎందుకంటే దేశంలో మిగులు విద్యుత్ ఉంది. ఎక్కడి నుండి తీసుకోవాలంటే అక్కడి నుండి తీసుకోవచ్చు. 2014–15లో చాలా ఎక్కువ రేటుతో కొనుగోలు చేయడం జరిగింది. అప్పుడది చాలా రీజనబుల్ రేటు. కానీ ఇప్పుడు దేశంలో మిగులు విద్యుత్ ఉంది. ఇప్పుడు ప్రభుత్వం ఫౌండేషన్ వేసిన భద్రాద్రి రాలేదు, యాదాద్రి రాలేదు. దాని తరువాత ఇంకా కొత్తగా ఏ ప్రాజెక్టులు తీసుకోబోతున్నారు. మెట్రో రైలుకి, కాళేశ్వరం ప్రాజెక్టుకి, ఎత్తిపోతల పథకాలకి ఎలా విద్యుత్ ఎలా కేటాయించబోతున్నారనే భవిష్యత్తు ప్రణాళిక ఏమిటి? భవిష్యత్తు అవసరాలు ఎలా ఎదుర్కొంటారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయడం లేదు.

హైదరాబాద్ పట్టణం చుట్టు ప్రక్కల 400మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అది ఈరోజు కాకున్నా రేపైనా ఏ ప్రభుత్వం వచ్చినా చేయాల్సిందే. రాష్ట్రం విడిపోయినప్పుడు అన్ని విషయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకి 54:46శాతంగా ఇస్తే, విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణకి విద్యుత్ కొరత ఉందని 54:46శాతంగా ఇవ్వాలని విభజన యాక్టులోనే పొందుపరచడం జరిగింది.

అలాగే శ్రీమతి సోనియా గాంధీ గారు కరీంనగర్ జిల్లాకి వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఎన్.టి.పి.సి. నుండి తెలంగాణకి 4000మెగావాట్ల విద్యుత్‌ని ఉచితంగా సరఫరా చేస్తామని తెలియజేయడం జరిగింది. ఎన్.టి.పి.సి.లో ప్రారంభించిన 800x2 = 1600MW విద్యుత్ ప్లాంట్ల విషయాన్ని తెలియజేయలేదు. మిగిలిన 800x3 = 2400MW కేంద్ర ప్రభుత్వం ఎప్పుడిస్తామందో తెలియజేయలేదు. 1600మెగావాట్లకి కూడా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లలోనే పనులు

జరుగుతున్నాయి. ఎప్పటివరకు పూర్తిగా 4000మెగావాట్ల విద్యుత్ మనకు అందుబాటులోకి వస్తుంది.

మనం అప్పుల రూపంలో ఏమి తీసుకున్నామనే విషయం కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు రూపంలో ఏమి తీసుకున్నామనే విషయం మనకు అవసరం. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు పొందడంలో విఫలమయ్యాము.

గతంలో రాజీవ్ గాంధీ విద్యుదీకరణ యోజన పథకం నుండి రూ.800కోట్లు గ్రాంటుగా పొందడం జరిగింది. దానివలన రైతులు చాలా లాభం పొందారు. ప్రభుత్వం అప్పులు తీసుకువచ్చి ERC ఇంట్రెస్ట్ రేటు తగ్గించిందని చెప్పడం గొప్ప పని కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నెల్లూరులో ప్రాజెక్టుని నిర్మించే సమయంలో జపాన్ నుండి మూడు శాతం ఇంట్రెస్ట్‌కే అప్పు తీసుకురావడం జరిగింది. కానీ ఇప్పుడు ప్రభుత్వం తొమ్మిది శాతానికి తీసుకువచ్చిన దానికి సంతోషపడుతోంది. అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి మనం గ్రాంటు రూపంలో నిధులు పొందాలి. అలా గ్రాంటు పొంది మిగులు విద్యుత్ రాష్ట్రంగా అవతరించాలి. కానీ, ఇతర రాష్ట్రాల నుండి మనం కొనుగోలు చేసుకొని మాదే గొప్పతనమని చెప్పుకోవడం మంచిది కాదని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

కొనుగోలు చేయడం వల్ల

آپ نے اوپر ایک پہاڑ بنا دیا۔

డిస్కంలు ఆర్థిక భారాన్ని మోసే పరిస్థితిలో లేవు. ప్రభుత్వమే గ్రాంటు ఇవ్వాలి. లేకుంటే, రేట్లు పెంచి ప్రజల మీద భారం వేయాలి. ఇప్పటికే రెండుసార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. మళ్లీ ఇప్పుడు ERC దగ్గర విద్యుత్ సర్ ఛార్జీలు, ఫ్యూయల్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం పెట్టుకొంది. దయచేసి యూనిట్‌పైనా ఒక్క నయా పైసా కూడా పెంచాల్సిన అవసరం లేదు. గతంలో రైతులకి ఏడు గంటల ఉచిత విద్యుత్‌ని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. ఐదు సంవత్సరాల వరకు యూనిట్‌పై ఒక్క రూపాయి కూడా పెంచమని చెప్పాం. చెప్పిన ప్రకారం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి డిస్కంలకి నిధులు ఇచ్చాము తప్ప, ప్రజల మీద భారం వేయలేదు. కానీ, రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు ప్రజలమీద సర్‌ఛార్జీ భారం వేశారు. దయచేసి ఇప్పటికైనా విద్యుత్ విషయంలో పరిశ్రమలకు గానీ, ఎవరికీ భారం వేయకూడదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హై ఓల్టేజీ సిస్టమ్‌తో కూడిన ట్రాన్స్‌ఫారమ్స్ ద్వారా రైతులకి విద్యుత్ అంతరాయం లేనటువంటి విద్యుత్‌ని అందజేశాం. అప్పుడు నా నియోజకవర్గంలోని మాచెర్ల గ్రామంలో 25కిలోవాట్ల హై ఓల్టేజీ సిస్టమ్‌తో కూడిన ట్రాన్స్‌ఫారమ్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అప్పటి ముఖ్యమంత్రి గారు శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పులివెందుల నియోజకవర్గంలో ఇంకొకటి ఇరవై ఐదు కోట్ల రూపాయలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాంటివి ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో 21లక్షల పంపుసెట్లు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ, 69శాతం agriculture down fall అయింది. విద్యుత్ వినియోగం తగ్గిపోయింది. కానీ, ఇప్పుడు అధిక వర్షాలు రావడం వల్ల 21లక్షల్లో దాదాపు 17 నుండి 18లక్షల పంపుసెట్లు నడుస్తాయి. దానికి కూడా సిద్ధం కావాలి. గతంలో 2015, 2016లో 6లక్షల పంపు సెట్లు మాత్రమే నడిచాయి. కానీ ఇప్పుడు 21లక్షల పంపుసెట్లలో నీళ్లు ఉన్నాయి. రైతులు కూడా ఖరీఫ్ పంట వేసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. దానికి విద్యుత్ సరఫరా చేసి, రైతులను ఆదుకోండి.

ప్రభుత్వం తీసుకున్న లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ పాలసీల్లో షార్ట్‌టర్మ్ పాలసీలో భాగంగా ప్రభుత్వం విద్యుత్‌ని కొనుగోలు చేస్తోంది. లాంగ్‌టర్మ్ పాలసీలో ఎలా చేస్తారు. ప్రభుత్వం సమర్పించిన నోట్‌లో భవిష్యత్తులో విద్యుత్ విషయంలో ఎలా చర్యలు చేపడుతారనే విషయాన్ని తెలియజేయలేదు. అలాగే విద్యుత్ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే భవిష్యత్తు చర్యల విషయంలో సవివరమైన వివరాలు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను మాట్లాడిన విషయాలను ప్రభుత్వం పాజిటీవ్‌గా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి విషయంలో ముందుండాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయంగా మేము బలహీనపడినా 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కోరికను కమిట్‌మెంట్‌తో పూర్తి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**12.40 మ.** శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు మన తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ రంగం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఒక హైదరాబాద్ మినహా మిగతా తొమ్మిది జిల్లాలు కూడా మెట్ట ప్రాంతాలు. చాలా వరకు వ్యవసాయం మొత్తం బావులు, బోర్ల పైన ఆధారపడి నడుస్తుంది.

(డెప్యూటి ఛైర్మన్ శ్రీ నేతి విద్యాసాగర్ గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

గతంలో తెలుగుదేశం హయాంలో పది సంవత్సరాలు, అలాగే కాంగ్రెస్ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించడం జరిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, ఐ.టి. రంగాలు సమాంతరంగా పురోగమిస్తున్న రాష్ట్రం మనది. రాష్ట్రానికి రెండు జీవ నదులు ఉన్న, గత సమైక్య రాష్ట్ర పాలకుల దుర్మార్గ పాలన ఫలితంగా సరైన ప్రాజెక్టులు కట్టకుండా మన భూములు ఎండబెట్టిన క్రమంలో మన వ్యవసాయం ఎక్కువ భాగం వర్షాధారితంగా మారిపోయింది. అందుకే మన రాష్ట్రంలో వ్యవసాయానికి విద్యుత్ వినియోగమే ప్రధాన పెట్టుబడిగా మారింది. ఇవ్వాళ మన టియస్ ఐ-పాస్ అనేది ప్రపంచంలోనే ప్రశంసలు అందుకుంటుంది. పెద్ద ఎత్తున పరిశ్రమలు మన హైదరాబాద్‌కి రావడం జరుగుతోంది.

అలాగే ఐ.టి. సంస్థలు కూడా మన రాష్ట్రానికే రావడం జరుగుతోంది. ఆ విధంగా విద్యుత్ అనేది చాలా కీలకమైన అంశంగా మారింది. విద్యుత్ వాడకం కూడా పెద్ద ఎత్తున అవసరమున్నది. ఇవ్వాళ విద్యుత్ ఒక నిత్యావసర వస్తువుగా మారింది. విద్యుత్ అంశం పైన గౌరవ మంత్రివర్యులు స్టేట్‌మెంట్‌లో చాలా వివరాలు ఇచ్చారు. ఈ రెండున్నర సంవత్సరాలలో ఏ విధంగా విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేసింది చూస్తున్నాం. ఎ.పి. నుండి తెలంగాణ విడిపోతే తెలంగాణ రాష్ట్రం చీకటి రాజ్యం అవుతుందని ఆఖరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పడం జరిగింది. అదే విధంగా చంద్రబాబునాయుడు గారు కూడా తెలంగాణ వస్తే మీకు విద్యుత్ దొరకదని చెప్పడం జరిగింది. గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ 'ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కడా కూడా విద్యుత్ కోతలు లేవు, చాలా చక్కగా విద్యుత్ ఇస్తున్నారు, నేను దానికి అభినందిస్తున్నాను' అని చెప్పడం జరిగింది. అందుకు వారికి ధన్యవాదాలు చెబుతున్నాను. ఎందుకంటే వాస్తవాన్ని వాస్తవంగా చెప్పారు కాబట్టి.

గతంలో పది సంవత్సరాలు తెలుగుదేశం హయంలో, పది సంవత్సరాలు కాంగ్రెస్ హయంలో ఎప్పుడు కూడా శాసనసభ సమావేశాలు నడిచిన లాంతర్లు, ఎండు గడ్డి లాంటివి తీసుకొని వచ్చే వాళ్లు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టులు, మిగతా పార్టీలు ఇలాంటివి తీసుకొచ్చేవి. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం, బిజెపి, కమ్యూనిస్టులు కూడా అదే రకంగా తీసుకొచ్చేవి. ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నదంటే సమైక్య పాలకులు చేసిన అశ్రద్ధ వల్ల ఇవ్వాళ మన ప్రాంతంలో జీవ నదులు పోయాయి, బొగ్గు ఉన్నది అయినా కూడా ఇక్కడ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించకుండా ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించుకుని, దాని ద్వారా వ్యవసాయం చేసుకున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ విద్యుత్ శాఖ మాత్యులు జగదీశ్వర్ రెడ్డి గారు, సియండి ప్రభాకర్ రావు గారు, రఘుమారెడ్డి గారు అలాగే ఉద్యోగస్తులందరూ కూడా బాధ్యత వహించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎంత ఖర్చైనా కూడా అందరికి 24 గంటలు, వ్యవసాయానికి మొదటి దఫా 7 గంటలు, ఇప్పుడు 9 గంటలు, అది కూడా పగటి పూట విద్యుత్‌ని ఇవ్వడం జరుగుతోంది. గతంలో చూస్తే రాత్రి పూట విద్యుత్ గంట లేదా రెండు గంటలు ఇచ్చినప్పుడు పాములు కరచి ఎంతోమంది రైతులు చనిపోవడం జరిగింది. అలాగే ఎలక్ట్రిక్ మోటర్లు కాలిపోతూ ఉంటే, దానిని రిపేరు చేయలేక రైతులు నానా అవస్థలు పడేవారు. పంట కూడా సరిగా పండకపోయేది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక సంవత్సరం లోపే విద్యుత్ కొరత లేకుండా చేయడం జరిగింది. అలాగే రైతులకు పగటి పూటనే విద్యుత్ ఇస్తున్నాం.

అదే విధంగా ఇవ్వాళ పరిశ్రమలు వస్తున్నాయి, ఐ.టి. రంగం అభివృద్ధి చెందుతుంది కాబట్టి, తదనుగుణంగా పెద్ద ఎత్తున విద్యుత్‌ను కొనుగోలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర విభజన జరిగినప్పుడు అన్ని ఆస్తులలో ఆంధ్రప్రదేశ్‌కు 58 శాతం, తెలంగాణకు 42 శాతం పంచడం జరిగింది. కాని విద్యుత్ విషయంలో మాత్రం ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర ఇబ్బందులలో ఉన్నది కాబట్టి 54 శాతం తెలంగాణకు, 46 శాతం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాలని కేంద్రం బిల్లులోనే పెట్టింది. కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మనకు ఎలాంటి సహాయం చేయకపోగా, లెక్క ప్రకారం ఇవ్వకుండా నష్టం చేయడం జరిగింది. అక్కడున్న తెలుగుదేశం ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘించినా కూడా ఇవ్వాళ బిజెపి గాని, కాంగ్రెస్ గాని ఎవ్వరూ కూడా మాట్లాడలేదు. ఈ రోజు కృష్ణపట్నంలో మనకు వాటా వచ్చేది ఉంది, అయినా కూడా మనకు వాటా ఇవ్వలేదు. వాళ్ల ధరలు కూడా ఎక్కువ ఉన్నాయి కాబట్టి, మనం ఆలోచిస్తే వాళ్లు ఇవ్వనిది మంచిదనే అభిప్రాయానికి వచ్చి వేరే ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది. ఆ విధంగా తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో బేషుగ్గా ఉందని చెప్పడానికి విద్యుత్ ఒక ఉదాహరణ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

టియస్ ఐ-పాస్ ఇనాగురేషన్ చేసిన తర్వాత ఎంతోమంది పారిశ్రామికవేత్తలు వచ్చి ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీస్ గాని, విదేశాల నుండి వచ్చిన ఇండస్ట్రీస్ గాని ఎంతోమంది, తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఒక సంవత్సరంలోపునే

విద్యుత్ కొరత లేకుండా ముఖ్యమంత్రిగారు చేశారని అప్రిషియేట్ చేయడం జరిగింది. విద్యుత్‌శాఖ మాత్యులు, వారియొక్క సిబ్బంది కూడా చాలా కష్టపడి పని చేశారని ప్రతి ఒక్కరు కూడా ప్రశంసించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యుపిఎ-1, యుపిఎ-2 అలాగే కాంగ్రెస్ పది సంవత్సరాల పాలనలో మేము కూడా అపోజిషన్‌లో ఉన్నాం, బిజెపి, కమ్యూనిస్టులు ఉన్నారు. ఆ సమయంలో ఉచిత విద్యుత్ పేరు చెప్పారే గాని ఎక్కడా కూడా విద్యుత్ ఇచ్చిన పాపాన పోలేదు. గంట, రెండు గంటలు రాత్రి పూట ఇచ్చారే తప్ప, పగటి పూట ఇవ్వలేదు. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. విద్యుత్ ఇవ్వడం వల్ల అందరు సంతోషంగా ఉన్నారు గాని ఎలక్ట్రిక్ మోటార్ కాలిపోతే వైండింగ్ చేసే వాళ్లు బాధపడుతున్నారు. ఎందుకంటే ఎక్కడా కూడా మోటార్లు కాలిపోవడం లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గారు ఏమి చెబుతారంటే మొత్తం హైదరాబాద్‌ను నేనే నిర్మించాను, విద్యుత్ కొరత లేకుండా చేశాను అని. గత పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ఏమి చేయలేదు, ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం కూడా ఏమి చేయలేదని చెబుతారు. అలాగే వారు కూడా ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు తప్ప, అది పూర్తిగా అమలు చేయలేదని చెబుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఫల్యాల వలనే విద్యుత్ కొరత ఏర్పడింది. కాని వాళ్లు చేశామని చెబుతున్నారు ఇంతకు ముందు షబ్బీర్ అలీ గారు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందడం లేదని ఒక మంచి మాట చెప్పారు. దానికి మేము కూడా ఒప్పుకుంటున్నాము. ఇవ్వాళ 54 శాతం విద్యుత్ తెలంగాణకు ఇప్పించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మీరు కూడా సభలో ఈ విషయం గురించి మాట్లాడారు. రామచంద్రరావు గారిని తెలంగాణకు సరైన విద్యుత్ లేదని, అందువల్ల విద్యుత్‌ను ఇప్పించడంలో మీరు కూడా దోహదం చేయమని అడగడం జరిగింది.

అధ్యక్షా, సబ్జెక్టు గురించే మాట్లాడుతున్నాను. ఇవ్వాళ అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు వచ్చాయంటే, విద్యుత్ కొరత గురించే మాట్లాడేది. ఈ రెండున్నర సంవత్సరాలలో తమరు ఎప్పుడైనా బ్యానర్లు గాని, ఎండిపోయిన గడ్డి గాని తీసుకొచ్చారా అధ్యక్షా. ఇవ్వాళ అటువంటి పరిస్థితి లేదు. చాలా చక్కటి కార్యక్రమాలు చేసి, ఒక విజన్‌తో తెలంగాణ గురించి అన్ని తెలిసిన నాయకుడే ఇవ్వాళ ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణ ప్రాంతమంతా మెట్ట ప్రాంతంలో ఉన్నది కాబట్టి గౌరవ మంత్రివర్యులను, గౌరవ సియండిలను ఇక్కడ నియమించి, ఏ విధంగా చేస్తే రైతుల యొక్క ఇబ్బందులను తొలగిస్తామనే దిశలో ఆలోచించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే టియస్ ఐ-పాస్, ఐ.టి. పరిశ్రమలు, ప్రముఖ సంస్థలు ఈ రోజు హైదరాబాద్‌లోనే హెడ్ క్వార్టర్స్ ఏర్పాటు చేసుకోవడం వలన అభివృద్ధి చెందుతున్నాము. అదే విధంగా తెలుగుదేశం ఇక్కడ లేనే లేదు. ఆ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యుత్ విషయంలో చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎంతసేపు హైటెక్ పరిపాలన వైపే పోయారు గాని, రైతాంగాన్ని పట్టించుకోలేదు.

గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన సంవత్సరం లోపునే, విద్యుత్ ఉండదన్న పెద్ద మనుషుల గూబ పగులగొట్టేటట్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అదే విధంగా మన దగ్గర సీలేరు ప్రాజెక్టు ఉండేది. మన మిత్రుడు సుధాకర్ రెడ్డి గారికి బాగా తెలుసు. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లోనే సీలేరు ప్రాజెక్టును ఆంధ్రలో కలుపుకున్నారు. మన ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టును కూడా ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి కలుపుకున్నారు. అది జల విద్యుత్ ప్రాజెక్టు. రూపాయి ఖర్చు లేకుండా మనకు ఉపయోగపడేది.

**1.00 మ.** అధ్యక్షా, రాష్ట్రంలో విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఘన విజయం సాధించింది కాబట్టి ప్రజలు చెప్పుకుంటూ ఉన్నారు. కాంగ్రెస్ వారు కొంత చేశామని చెప్పుకుంటున్నారు, తెలుగుదేశం పార్టీవారు కూడా రైతు యాత్ర చేపట్టి వారు విమర్శించారు. అసలు రైతులను ముంచినది తెలుగుదేశం పార్టీవారు. ఇక నుంచైనా చిల్లర మల్లర రాజకీయాలు చేయకుండా ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని మీ ద్వారా కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: While participating in the debate on the power situation in the state of Telangana, on behalf of my AIMIM Party, I would like to bring a few things to the notice of the Government regarding prevailing electricity situation in the state for its consideration and to take necessary action. In the note that has been circulated among all the Members of this august House by the Government in respect of power situation in the state shows us a very good picture of the power position as on today. When compared with the erstwhile Andhra Pradesh state, there is a

considerable improvement in the power situation after formation of the state of Telangana for the last two and a half years and it is quite satisfactory for all of us with the best possible measures initiated and implemented by the Government of Telangana under the leadership of Sri K. Chandrasekhar Rao, the Hon'ble Chief Minister.

However, in spite of all these developments, there are still certain power projects which are pending and some of them are under pipeline such as Badradri Power Project etc. which needs to be completed as swiftly as possible. Taking into consideration of various lift irrigation projects in the state, we have an immense power requirements in future to cater to the ever-increasing agricultural requirements. In the wake of the demonetisation policy announced and implemented by the Government of India and keeping in view of the prevailing economic situation in the country in general and in the state of Telangana in particular, I hope the Hon'ble Minister for Power may give the financial status of the power projects whether it is thermal, hydel, solar or wind. As it is a Short Discussion, I don't want to go in to details of the various power projects such as solar, wind, thermal etc. which are in pipeline, however, with the same tone and tenor, I would urge upon the Hon'ble Minister for Electricity to give a detailed picture to the House.

Coming to the domestic sector, particularly in the Old City of Hyderabad,

صاحب! ہمارے پاس پاور سپلائی کا جو present situation ہے، ابھی تو peak season بھی نہیں ہے، رمضان اور محرم میں ہم نے دیکھا کہ دن میں کئی کئی بار undeclared, unscheduled power cuts ہوتے ہیں۔ ہم کئی بار local official level پر کئی بار میٹنگس بھی کئے۔ ہم نے کئی forums میں discuss کیا۔ تو وہاں پر problem، میرا جہاں تک اندازہ ہے، جس طریقہ سے ہماری پارٹی نے propose بھی کیا ہے، کہ کئی جگہوں کو identify کیا گیا ہے جہاں پر sub stations کی ضرورت ہے۔ اس میں کافی وقت سے کوئی progress نہیں ہو رہا ہے۔ کئی جگہوں پر ضرورت تھی، land acquire کرکے وہاں پر sub stations لگانے کی ضرورت تھی۔ وہاں پر کوئی progress نہیں ہوا ہے۔ بعض جگہ زمین acquire کی جا چکی ہے تو وہاں پر sub stations نہیں بنائے گئے۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ وہ ان کاموں کو جلد سے جلد مکمل کرے اور وہاں کی جو day to day situation ہے، پورے پرانے شہر میں کافی مرتبہ جب شام کا وقت ہوتا ہے، during the night, there are a lot of power cuts. So, it is a fact because they have not declared , the schedule is not announced by the Government that there would be power cut. So we face a lot of problems. تو اس میں immediate وہاں پر کیا problems ہیں، ان کو identify کرکے ان کو rectify کرنے کی ضرورت ہے تاکہ وہاں پر بھی uninterrupted power supply دی جائے۔ ہمارے پاس ہم دیکھتے ہیں کہ نئے شہر کے اندر کافی satisfactory supply ہے، ہر چیز میں کوئی problem نہیں ہے تو old city کے ساتھ کیوں سوتیلا سلوک کیا جاتا ہے؟ آپ یہاں پر بھی دیکھئے کہ maintenance کس طریقے سے کیا جائے کیونکہ ابھی دیکھتے دیکھتے summer شروع ہو جائے گا۔ ابھی فروری ختم ہوگا اور آپ کا consumption بڑھے گا۔ آپ کو پاور کی کافی ضرورت رہے گی تو اس وقت تو زیادہ problems ہونے والے ہیں۔ So, I think that this is the time when maintenance activity should be taken up. اور جہاں جہاں پر بھی transformers کو enhance کرنے کی ضرورت ہے، جہاں جہاں پر بھی آپ کی جو technical چیزیں ہیں، ان کی وجہ سے یہ problems رہے ہیں، اس کو صحیح کرنے کی ضرورت ہے، and I am told that at many places where there are transformer issues, کہیں overload ہوتا ہے، کہیں transformers کا problem ہوتا ہے تو replacement وقت پر نہیں ہوتا۔ وہاں پر transformers کے repair کا جو problem ہے، پرانے شہر سے repair کا جو شیڈ ہے وہ کافی دور ہے۔ تو mobile transformers کو یا پھر replacement کے لئے کافی وقت ہوتا ہے تو یہ propose کیا گیا تھا کہ پرانے شہر میں کسی جگہ پر آپ اس کو ڈالیں۔ پرانے شہر میں transformers کا ایک repair unit store کریں تاکہ replacement کرنے کا جو travel time ہوتا ہے، اس میں cut down کیا جا سکے۔ اور اس سے بہت کہ پرانے شہر میں کئی جگہیں ایسی ہیں جہاں پر narrow lanes and bylanes ہیں، کئی جگہوں پر آج کل جو live wires ہیں،

یا تو آپ اس کو punch cables کے ذریعہ replace کریں، کئی جگہوں پر جو چیزیں کا problem ہے، تھوڑے تھوڑے وقفے سے drip ہو جاتے ہیں، problem ہوتا ہے، کئی کئی گھنٹے تک power supply نہیں ہوتی تو یہ تمام جو چھوٹی موٹی چیزیں ہیں، ان کو فوری طور پر take up کیا جا سکتا ہے۔ اور دوسری بات، جیسا کہ میں نے کہا کہ پرانے شہر میں آپ repair shed بھی بنائیں اور mobile transformers کے لئے کوئی جگہ allocate کرکے وہاں پر store کریں۔ خاص طور پر جب peak summer رہے گا، اس میں جو جو بھی measures لینا ہے، I think that this is the right time when this discussion has taken place,this is well in advance that we can take up all these things, اور پاور سپلائی میں تلنگانہ کی جو overall situation ہے، so, this year, since the monsoon has also been very good, تو جو agricultural pumpsets ہیں، I think that they will all be put to use at least this year. پچھلے دو سال ہم نے دیکھا کہ جتنا بھی agricultural sector ہے، وہاں پر جتنا power consumption ہے، اس میں کافی cut down رہنے کی وجہ سے شہر کو proper supply مل رہی تھی، جہاں تک ہماری analysis ہے، منسٹر صاحب اپنی بات رکھ سکتے ہیں تو اس بار وہ situation نہیں رہے گا۔ I think that the harvest will be very good. This year agricultural sector will have a bigger produce, لیکن جہاں تک شہر کی سپلائی کا سوال ہے، آپ اس کو بھی یقینی بنانے کے لئے اچھے سے اچھے انتظامات کریں۔ اور آخر میں میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے اس پر بولنے کا موقع دیا۔ Thank you Chairman Sir.

శ్రీ యన్. రామచంద్రరావు: అధ్యక్షా, పవర్ ప్రాజెక్ట్‌ల విషయంపై చర్చించేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏదైతే భయాందోళనలతో గత ప్రభుత్వాలు చెప్పడం జరిగిందో దానికి విరుద్ధంగా అర్బన్ ఏరియాలో 24గంటల కరెంట్ సప్లై, వ్యవసాయదారులకు 9గంటల పాటు కరెంట్‌సప్లై చేయాలనే ప్రభుత్వ

ప్రయత్నం నిజంగా అభినందనీయము. చిన్న చిన్న సమస్యలు ఉంటాయి, ఏమైనప్పటికి బ్లేమ్ గేమ్ అనే కాకుండా ఒకటి మాత్రం మనం గుర్తు పెట్టుకోవాలి. కరెంట్ ఉత్పత్తి పెరగడంలో కొన్ని కారణాలున్నాయి. దేశవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి కూడా పెరిగింది. థర్మల్ విద్యుత్ యొక్క ఉత్పత్తి కూడా పెరిగింది. గతంలో కోల్ స్కామ్ మరియు అనేక స్కామ్‌లు కూడా జరిగాయి.

తెలంగాణలో దామరచర్ల ప్రాజెక్ట్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా అన్నారు. ప్రకాష్ జవదేకర్ గారు environmental clearance యాదాద్రి ప్రాజెక్టుకు వారం రోజులలో ఇవ్వడం జరిగింది. సాధారణంగా క్లియరెన్స్ ఇవ్వడానికి ఏడాది గానీ, రెండు ఏళ్లు గానీ పడుతుంది. తెలంగాణ రాష్ట్రం పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారం రోజులలో ఇచ్చారు. ఆ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కాబట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదనే అభియోగం ఏదైతే ఉందో అది వాస్తవానికి దూరమైన విషయాన్ని కూడా సభ్యులు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఏదేమైనప్పటికి తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ అనేది చాలా ముఖ్యం. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు ఖర్చు ఎంతవుతుంది? ఇప్పుడు సర్‌ప్లస్ ఉంది వాస్తవమే కాని, వానలు పడటం వలన వ్యవసాయదారులు బోరుబావుల మీద ఆధారపడతారు కానీ, వానలు పడనప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చేసే ఉత్పత్తి సరిపోదని అందరూ భావిస్తున్నారు. రానున్న రోజులలో పరిస్థితిని ఏవిధంగా ఎదుర్కోవాలో ముందుగానే తయారుగా ఉండాలి. ఇప్పుడు సర్‌ప్లస్‌లో ఉన్నా కూడా భవిష్యత్‌లో సర్‌ప్లస్‌లో ఉంటామా అనే విషయం కాదిక్కడ. తెలంగాణ రాష్ట్రంలో సోలార్ పవర్‌కు మంచి అవకాశాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో 2వేల మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుకు అనుమతి కూడా ఇచ్చారు. సోలార్ మరియు విండ్ పవర్‌ని ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటే ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలుసుకోవాలి. వానలు ప్రతిసారీ పడకపోవచ్చు, సర్‌ప్లస్ కూడా ఉండకపోవచ్చు. సోలార్ పవర్ యొక్క స్టేట్‌మెంట్ నాకు కనపడలేదు. సోలార్ మరియు విండ్ పవర్ ప్రాజెక్టులు తెలంగాణలో ఎంతవరకు అభివృద్ధి చేస్తామో, పీయూష్ గోయల్‌గారు తెలంగాణకు వచ్చినప్పుడు వారు కూడా చెప్పడం జరిగింది. ప్రజలందరినీ సోలార్ పవర్‌ను ఉపయోగించేట్లు చూడవలసిన అవసరం ఉంది. సోలార్ పవర్‌ని మనం ఉపయోగించడమే కాకుండా ప్రభుత్వానికి కూడా సప్లై చేసే అవకాశం కూడా ఏర్పడుతుంది.

ప్రైవేటు పవర్ ప్లాంట్లు ఏర్పాటుకు రాష్ట్రంలో ఎంతమందికి అనుమతులిచ్చారో వాటికి సంబంధించిన వివరాలు ఇస్తే బాగుంటుంది. కేంద్రప్రభుత్వం విద్యుత్ విషయంలోనే కాదు ఏ విషయంలోనైనా సహాయం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని పవర్ సర్‌ప్లస్‌గా చేస్తే చూడాలని మాకు కోరికగా ఉంది. సామాన్య మానవుడి మీద యూనిట్ రేటు పెంచి భారం వేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకసారి పెంచడం జరిగింది. దీనివలన దిగువ, మధ్యతరగతి ప్రజల మీద భారం పడింది. చిన్న తరహా పరిశ్రమలకు కరెంట్ ఛార్జీలు పెంచితే వారు మరలా ప్రజల మీద భారం వేస్తారు కాబట్టి రేట్లు పెరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలుపుతూ, ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వాస్తవ పరిస్థితులపై షార్ట్ డిస్కషన్ లో మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వరుస కరువులు, ఇబ్బందుల గురించి ప్రతిపక్షసభ్యులు చెప్పారు. వ్యవసాయం కుదేలు అయ్యింది. విద్యుత్ ఆదా అయ్యింది ఎందుకంటే బోరు పంపులు పనిచేయకపోవడం వలన. గౌరవ మంత్రిగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే చంద్రబాబుగారి పాలనలో విద్యుత్‌కి సంబంధించిన బషీర్‌బాగ్ ఉద్యమంలో నా కంటికి రబ్బర్ బుల్లెట్ తగిలింది. యూపిఏ ప్రభుత్వం ఏమి చేసిందో గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పడం జరిగింది. 6వందల మెగావాట్ల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు గాని, 12వందల మెగావాట్ల సింగరేణి కాలరీస్ జైపూర్ ప్లాంటు గానీ, 240 మెగావాట్ల జూరాల గానీ, 30 మెగావాట్ల పులిచింతల ప్రాజెక్టు గానీ తీసుకుంటే విత్తు వేసి, చెట్టు పెంచిన తరువాత మాత్రమే పండ్లు వస్తాయి. విత్తు వేసిన దగ్గర నుండి అందరినీ మెచ్చుకోవాలి. ఎవరైనా సరే మంచిని మంచి అని అనాలి. కేసీఆర్‌గారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ వల్ల వచ్చిందని, అలా అనుకోకపోతే అంతకంటే మూర్ఖుడు లేడని. డిస్కమ్స్, ఎఆర్ఆర్ రెండు రిపోర్టులు ఇచ్చాయి. ఎఆర్ఆర్ రిపోర్ట్ ప్రకారం ఛార్జీలకు సంబంధించిన వివరాలు పొందుపరచలేదు. డిసెంబర్ 31 వరకు ఛార్జీలు వేయడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం అత్యున్నత సమావేశంలో బిల్లు వ్యవస్థ సరళీకృతం చేయడం కొరకు విద్యుత్ స్లాబ్ రేట్లు కుదించే కార్యక్రమంలో ఉన్నారు. ఎఆర్ఆర్ రిపోర్ట్‌లో పొందుపరిచారు. బీహార్ ఇప్పటికి 80 స్లాబ్‌లను 27కి కుదించింది. మన దగ్గర స్లాబ్‌లు రకరకాలుగా ఉన్నాయి. ఇప్పటికే 9.14శాతం ఛార్జీలు పెంచారు. దాదాపుగా రూ.1,900 కోట్లు ఫైన్ వేసారు. దాదాపు రూ.12,000 కోట్లకు పైగా రెవెన్యూ లోటు ఉంది. ఇలాంటి పరిస్థితిలో సామాన్యుడికి ఇబ్బంది లేకుండా చూడాలి. ఉదయ్ పథకంలో రాష్ట్రప్రభుత్వం చేరుతున్నట్టుగా ప్రకటించింది. దాని వల్ల

జరిగే ప్రయోజనాలు ఏమిటి, వాస్తవంగా ఎంత ఖర్చు వస్తుంది, ఈ ఉదయ్ స్కీమ్‌లో రాష్ట్రప్రభుత్వం చేరడం వలన ఎన్ని నిధులు వస్తున్నాయి, మిగిలిన దానికి రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా గ్యారంటీ ఉంటుంది.

1.20 మ. బిల్లుల వ్యవస్థను కూడా సరళీకృతం చేయవలసిన అవసరం ఉంది. వినియోగదారుల మీద భారం మోపుతూ ఇప్పటికే 9.14 శాతం వరకు విద్యుత్ చార్జీలను పెంచడం జరిగింది. వారి మీద ఆ రకంగా దాదాపు రూ.1,800 కోట్ల భారం వేశారు. నార్తర్న్ అండ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఎకనామికల్ స్టేట్‌మెంట్స్‌ను ప్రభుత్వానికి సమర్పించాయి. దాని ప్రకారం రూ.1,200 కోట్లు రెవెన్యూ డెఫిషిట్ ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో సామాన్యుడి మీద ఎలాంటి భారం పడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం పవర్ సెక్టార్‌లో "ఉదయ్" అనే పేరుతో కొత్తగా ఓ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అందులో చేరుతున్నట్లు మన రాష్ట్రప్రభుత్వం కూడా ప్రకటించడం జరిగింది. దాని వలన మనకు జరిగే మేలు ఏమిటి, ఎంత ప్రయోజనం చేకూరుతుంది, ఈ ఉదయ్ పథకంలో చేరడం వలన మనకు ఎంత మేరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది , మిగిలిన మొత్తానికి రాష్ట్రప్రభుత్వం ఏ విధంగా పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు గ్యారెంటీ ఇస్తుంది అనే అంశాల గురించి స్పష్టత కావాలి. ఇప్పటికే వినియోగదారుల మీద దాదాపు రూ.1900 కోట్ల భారం పడింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రతిసారీ ప్రజల మీద ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచము అని చెబుతూ వచ్చారు. విద్యుత్ వినియోగదారులు చాలా కష్టాల్లో ఉన్నారు. ఇబ్బందులు పడుతున్నారు. అందుకని వారికి ప్రత్యేకంగా కొన్ని ఉపశమన చర్యలు ప్రకటించవలసిన అవసరం కూడా ఉంది. టిఓడి అంటే టైమ్ ఆఫ్ డే.. అంటే సాయంత్రం ఆరుగంటల నుండి రాత్రి పదిగంటల లోపు జరిగే విద్యుత్ వినియోగం పైన ప్రత్యేకంగా ట్యాక్స్ వేస్తున్నారు. అటు పరిశ్రమలకు ఇటు వాణిజ్య మరియు గృహావసరాలకు ఈ టిఓడి వేస్తున్నారు. దానిని కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది.

మనది ప్రోగ్రెసివ్ స్టేట్ అని గొప్పగా చెప్పుకుంటున్నాము. వంద యూనిట్లు కాకుండా, రెండు వందల యూనిట్ల వినియోగం వరకు ఛార్జీల పెంపు లేకుండా చూడవలసిన అవసరం ఉంది. యాదాద్రి మరియు భద్రాద్రి ప్రాజెక్టుల విషయంలో త్వరగా అనుమతులు కేంద్రం నుండి తీసుకురావలసిన అవసరం ఉంది. మేము కూడా భేషజాలు పక్కన పెట్టి మీతో పాటు కలిసి వస్తాము. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సు విషయంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక థర్మల్ ప్లాంట్ ఉత్పత్తి దశకు రావాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది, అందులో ఎన్ని సమస్యలు ఉంటాయి అనేది మనకు తెలుసు. ప్రైవేట్ ఉత్పత్తిదారుల దగ్గరనుండి విద్యుత్తును కొనుగోలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి, మనం సొంతంగా ఉత్పత్తి చేస్తే ఎలా ఉంటుంది, అనేటటువంటి విషయాలను పరిశీలించవలసి ఉంటుంది.

ముఖ్యంగా యాదాద్రి ప్రాజెక్టు విషయంలో మూడు ముఖ్యమైన కొర్రీలు వేసారు. మొదటిది 6.5 టిఎంసి కృష్ణా వాటర్ అస్యూర్డ్ అండ్ అలకేటెడ్ వాటరా లేక ఏ రకంగా ఏర్పాటు చేస్తున్నారు అనేది కేంద్ర ప్రభుత్వం అడగడం జరిగింది. రెండవది, బొగ్గు కేటాయింపు కేంద్ర ప్రభుత్వం చేయాలి. అది ప్రస్తుతం ఏ దశలో ఉంది? బొగ్గు లభ్యత ఉందా, లేదా? ఇక మూడవ అంశం రైల్వే లైన్. రైల్వే ట్రాక్‌కి, ఈ యాదాద్రి ప్రాజెక్టుకి మధ్య 17 కి.మీ. దూరం ఉంది. ఈ దూరాన్ని కలుపుతూ రైల్వే శాఖ ట్రాక్ వేస్తుందా, లేదా? ఇలాంటి అనేక ప్రశ్నలు ఉన్నాయి. నా అంచనా ప్రకారం వచ్చే సంవత్సరానికి 2000 మెగావాట్ల విద్యుత్ కొరత ఉంటుంది. దాన్ని మీరు ఏ రకంగా అధిగమించబోతున్నారు? ఏ రకంగా ఉత్పత్తి చేయబోతున్నారు? ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. అందులో లొసుగులు ఉన్నాయో, లేదో నాకు తెలియదుగాని, పేపర్లలో మటుకు అనేక ఆర్టికల్స్ వచ్చాయి. మీరు మంచి ఉద్దేశ్యంతో చేసి ఉండొచ్చు. జనవరి నాటికి వార్దా, డిచ్‌పల్లి, మహేశ్వరం లైన్ పనులు పూర్తవుతాయి, 765 కె.వి. ట్రాన్స్‌మిషన్ జరుగుతున్నది, మొదటి దశలో వెయ్యి, రెండవ దశలో మరొక వెయ్యి మెగావాట్ల విద్యుత్తు వస్తుందంటున్నారు. కాని మనం వారి కంట్రోల్‌లోకి వెళ్లినట్లు నాకు అనిపిస్తున్నది. అంటే ఛత్తీస్‌ఘడ్ పవర్ కంపెనీలు మనకు టర్మ్స్ డిక్టేట్ చేసే కండిషన్సు మనం వారితో కుదుర్చుకున్న ఆ యొక్క ఎంఓయులో ఉన్నాయి, దాని వలన చాలా తీవ్ర ఇబ్బందులు ఉంటాయి, దానివలన చివరకు వినియోగదారులు నష్టపోతారు కాబట్టి మీరు ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారు, అవసరమైతే ఆ ఒప్పందం రద్దుచేసుకునే విషయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఒక పక్క దేశంలో మిగులు విద్యుత్ ఉంది, రెండు రూపాయలకే మేము సప్లై చేస్తామంటున్నారు. అటువంటప్పుడు కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ, ఇన్ని ప్లాంట్లు ఎందుకు నిర్మించాలి, ఈ రిస్కు, ఈ పిటిషన్లు, ఈ కోర్టుల వ్యవహారం ఏమిటి? అసలు పవర్ సెక్టార్‌లో ఇంత అభద్రతా భావం ఎందుకు? ఈ విషయంలో నాకు క్లారిఫికేషన్ ఇప్పించవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మనకు రీ-ఆర్గనైజేషన్ చట్టం ప్రకారం విద్యుత్ విషయంలో కేంద్రం నుండి అస్యూరెన్సు కూడా ఉంది. మనకు రావలసిన వాటా గురించి గట్టిగా అడగండి. మంత్రులు కేవలం మాటలు చెప్పడం కాదు, తెలంగాణను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు కావాలి. ఇప్పటికీ ఇంకా విభజన చట్టం పూర్తిగా అమలుచెయ్యలేదు. సోలార్ విద్యుత్తు 900 మెగావాట్లు వస్తుందని చెప్పారు. మనకి హైడల్ మరియు సోలార్ విద్యుత్తు ఎప్పుడూ సీజనల్ మాత్రమే. దిగువ సీలేరు మనకు కామధేనువు లాంటిది. సంవత్సరం పొడుగునా మనకు విద్యుత్తు అందేది. కాని నేడు అది పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది. అలాగే ఇందిరాసాగర్ కూడా వాళ్లకి పోయింది. మనకు లెక్కలు చెప్పరు కానీ, జెన్‌కో మాకు ఇంత కట్టాలి అంటారు గానీ, సింగరేణికి కట్టేది మాత్రం కట్టరు. కాబట్టి మీరు అన్ని విషయాలు పరిశీలించండి. అఖిల పక్ష సమావేశం పెట్టండి. మీకు అనేక సూచనలు, సలహాలు వస్తాయి. రాష్ట్రం అంటే అందరిదీ. అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా మేము మీతో కలిసి వస్తాము. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అధ్యక్షా.

ఇకపోతే నగరంలో విద్యుత్ విషయంలో పరిస్థితి ఇంకా మెరుగుపడాలి. మరిన్ని సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి. వాటి కొరకు భూమి కేటాయింపు జరగాలి. గౌరవ మంత్రిగారు చొరవ తీసుకుని, కలెక్టర్లతో మాట్లాడాలి. భూమి కేటాయింపు జరగక, సబ్‌స్టేషన్లు రావడం లేదు. హెచ్.టి. లైన్లు ఎక్కడో దూరంగా ఉంటాయి. కరెంటు ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి.

హైదరాబాద్‌లో కేవలం వెయ్యి మాత్రమే ఎల్ఇడి బల్బులు పెట్టారు. వాటి వినియోగాన్ని ప్రోత్సాహించినట్లయితే, విద్యుత్ వినియోగంలో పొదుపు జరుగుతుంది. సదరన్ డిస్ట్రిబ్యూషన్ వాళ్లు ఇప్పటివరకు దాదాపు 2,50,000 ఎల్ఇడి బల్బులు పంపిణీ చేసారు. సిటీలో మాత్రం ఈ విషయంలో చాలా వెనుకబడి ఉంది. దాని వలన జిహెచ్ఎంసి పరిధిలో దాదాపు వందకోట్ల రూపాయల భారం వినియోగదారుడి మీద పడింది. కాబట్టి ఈ విషయంలో ఎల్ఇడి బల్బుల వినియోగాన్ని ప్రోత్సహించండి. పవర్ సేవింగ్‌కి అది మంచి అవకాశం. చివరగా యాదాద్రితోపాటు, మా భద్రాద్రి ప్రాజెక్టు కూడా త్వరలో కార్యరూపం దాల్చాలని కోరుతూ, ముగిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు మా ఎల్‌పి గారు విద్యుత్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి, వస్తున్న ఫలితాల గురించి అభినందిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా నేను కూడా ప్రభుత్వం యొక్క కృషిని అభినందిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా యాదాద్రి ప్రాజెక్టుకి శంకుస్థాపన జరగడం సంతోషకరం. అందులో అక్కడ తమ భూమిని ప్రభుత్వానికి అప్పగించిన పేద రైతులు, తదితరులు తమకు అందవలసిన నష్టపరిహారం గురించి ఎంతో ఆశతో ఇంకా ఎదురుచూస్తున్నారు. రెండవ అంశం - మిషన్ భగీరథ మరియు తదితర కార్యక్రమాల కొరకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకుంటున్నది. చివరికి రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందని నా భయం. రాబోయే తరాలకు మనం అప్పులు మిగులుస్తామనే ఒక బాధ కూడా ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం జాగ్రత్తగా ముందుకు వెళ్లవలసి ఉంది.

SRI M.S. PRABHAKAR RAO: First of all, I would like to congratulate the Hon'ble Chief Minister Sri Kalvakuntla Chandrasekhar Rao garu and then, I would also like to congratulate the Hon'ble Minister for Energy Sri G. Jagadishwar Reddy garu and his entire team for the efforts put in by them to overcome the power crisis in the State. గత రెండు సంవత్సరాల కాలంలో మనం అనేక మంచి మార్పులు చూసాము. పవర్ సెక్టార్, ఇరిగేషన్, హెల్త్ మరియు విద్యారంగంలో ఎంతో అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనబడుతున్నది. చాలా వేగవంతంగా, ఎవరూ ఊహించని రీతిలో ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నది. పాజిటివ్ రిజల్ట్స్ రావాలంటే ముందు ఆ రంగం బలోపేతం కావాలి. ఏ రంగమైనా బలహీనంగా ఉంటే, మంచి ఫలితాలు రావు. పవర్ సెక్టార్‌లో ముఖ్యమంత్రిగారు తీసుకున్న గొప్ప నిర్ణయం ఏమిటంటే దాదాపు 20,000 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం. ఆ ఉద్యోగులలో చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీలు ఉన్నారు. ఒకప్పుడు వారంతా ఎంతో అభద్రతతో ఉండేవారు. ముఖ్యమంత్రిగారు మంచి విజన్‌తో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. వారి బ్రతుకుల్లో వెలుగును నింపారు. ఇది ఆషామాషీ విషయం కాదు. వారు సెక్యూర్డ్‌గా ఉన్నారు కాబట్టి, విద్యుత్ రంగంలో ఈ రోజు మనం పాజిటివ్ రిజల్ట్స్ చూడగలుగుతున్నాము.

రాష్ట్ర విభజన జరిగిన తరువాత విద్యుత్ రంగం పరిస్థితి అందరికీ తెలిసిందే. 270 మెగావాట్ల విద్యుత్ షార్టేజిని వారు మనకు అప్పగించి వెళ్లారు. డిమాండుకు, సప్లైకి మధ్య చాలా వ్యత్యాసం ఉండేది. రోజులో నాలుగు నుంచి ఎనిమిది గంటల వరకు విద్యుత్తు కోతలు విధించేవారు. కాని ఈ రోజు ఆ పరిస్థితి లేదు. గృహావసరాలకు, వాణిజ్య అవసరాలకు అవసరమైనంత మేరకు నాణ్యమైన విద్యుత్తును

అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను. పరిశ్రమలనేవి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి చాలా అవసరం. ఆర్థిక రంగం బలంగా ఉండాలంటే పరిశ్రమలు రావాలి. గతంలో రెండు,మూడు రోజుల పాటు విద్యుత్తు సమస్య కారణంగా పవర్ హాలిడేస్ ప్రకటించి, పరిశ్రమలు మూసివేసేవారు. కాని ఈ రోజు అందుకు భిన్నమైన పరిస్థితి ఉంది. పెట్టుబడిదారులు మన దగ్గర పరిశ్రమలు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారంటే, ప్రపంచంలో పెద్దపెద్ద కంపెనీలు, పేరుమోసిన సంస్థలు మన దగ్గర పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారంటే అందుకు కారణం ముఖ్యమంత్రిగారి ఆలోచన, ప్రకటించిన చక్కటి ఇండస్ట్రియల్ పాలసీ, ఇక్కడ ఉన్న మెరుగైన శాంతి,భద్రతలు ఇవన్నీ చూసి పారిశ్రామికవేత్తలు తెలంగాణ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల విషయానికి వస్తే, గతంలో ఎంతో నిర్లక్ష్యం ప్రదర్శించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి ఎంతో ఆలస్యం జరిగేది. దాని వల్ల వ్యవసాయం బాగా దెబ్బతిన్నది. నేడు ఇరవై నాలుగు గంటలలోపే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టి, రైతుల అవసరాలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందజేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిది.

ఎక్కడైనా ఋణం ఇచ్చిన వాళ్లు తదనంతర కాలంలో వడ్డీ రెట్లు పెంచుతారు. కాని ఆర్ఇసి వారు మన రాష్ట్రంలో విద్యుత్ రంగం యొక్క పనితీరుని చూసి, వడ్డీ రేటును తగ్గించడం జరిగిందటే అది మామూలు విషయం కాదు.

This is for the first time I have come across such a drastic downfall in the rate of interest from 12% to 9%. I think this could be possible only because of our efficiency. అందువల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.200 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనం చేకూరింది.

1.40 మ.

అదే విధంగా ప్రభుత్వం ఈ పవర్ సెక్టారుని చాలా సానుకూల దృక్పథంతో చూస్తోంది. ఈరోజు గవర్నమెంటు తరపున రూ.4584.50కోట్ల సబ్సిడీని పవర్ సెక్టార్‌కి ఇస్తున్నట్లు తెలిసింది. ముఖ్యంగా మనం అగ్రికల్చర్ సెక్టారులో చూశాం, అన్నదాతలు బాగా ఉన్న రాష్ట్రాలు మాత్రమే అన్ని రకాలుగా బాగున్నాయి. గత రెండున్నర సంవత్సరాలుగా మనం చూశాం, పవర్ కోసం అన్నదాతలు ఆందోళనలు చేసిన సందర్భాలు లేవు. అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారు. అన్నదాతలకు తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. జంట నగరాలలో నిరంతర విద్యుత్ సరఫరాను నిర్వహించడానికి, సబ్‌స్టేషన్లను అంతర్గతంగా లింకప్ చేయడానికి 142 సికెఎం ల 400 కెవి లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. అందుకు హైదరాబాదు నగర ప్రజల తరపున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. విశ్వ నగరంగా, సేఫ్టీ సిటీగా, స్మార్ట్ సిటీగా హైదరాబాదు నగరాన్ని తీర్చిదిద్దుతూ ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ముందుకెళుతోంది. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై లఘు చర్చకి సభలో అవకాశం ఇచ్చినపుడు గౌరవ ఎల్ఓపి మహ్మద్ అలీ షబ్బీర్ గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, అల్తాఫ్ రజ్వీ గారు, రామచంద్రరావు గారు, పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, రాజగోపాల్‌రెడ్డి గారు, ప్రభాకర్ రావు గారు చర్చలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల, ఈరాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై అందరూ సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. వారందరికీ ప్రభుత్వం తరపున నేను కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ సందర్భంగా గౌరవ సభ్యులు కొన్ని విలువైన సూచనలు కూడా చేశారు. అవన్నీ రాష్ట్రానికి ఉపయోగపడే సూచనలే కాబట్టి వాటిని తప్పకుండా గమనంలోకి తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు అల్తాఫ్ రజ్వీ గారు మాట్లాడుతూ, పాతనగరంలో విద్యుత్ సరఫరాకి సంబంధించిన కొన్ని విషయాలను మాదృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే ఆ విషయాల మీద ప్రభుత్వం దృష్టి సారించింది. అక్కడ ఉన్న సమస్యలను గుర్తించాం. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న పరిస్థితుల జోలికి నేను వెళ్లను కానీ .. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా, ఈదేశంలో ఎక్కడ విద్యుత్ లభ్యమైనా సరే ఇక్కడికి తీసుకరావాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ప్రధానంగా ఏదైతే హైదరాబాదు నగరానికి గతంలో చెడ్డపేరు వచ్చిందో, మొదటిసారిగా చరిత్రలో పారిశ్రామికవేత్తలు వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందో ఆ పరిస్థితి పోవాలె, హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్‌ని పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో, ఇంకొకవైపు తెలంగాణ రైతాంగం దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు, నిర్లక్ష్యం చేయబడ్డారు కాబట్టి వారికి అనుకూలంగా విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడానికి మా సిబ్బంది ప్రయత్నాలు చేశారు. విద్యుత్ బయటి రాష్ట్రాల నుంచి కొని ఇద్దామన్నా విద్యుత్ సరఫరా చేయడానికి సరిపోయే పద్ధతిలో లైన్లు గానీ, ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ లేకుండె. ప్రధానంగా హైదరాబాదు

పాత నగరంలో దారుణమైన పరిస్థితి ఉండేది. అది వాస్తవమే. పవర్ సప్లై చేసినా అది తట్టుకునే సబ్‌స్టేషన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ లేకుండే. వాటిని వీలైనంత త్వరగా రిపేర్ చేయడానికి ప్రయత్నం చేశాం. 220 కెవి సామర్థ్యం గల ఏడు సబ్‌స్టేషన్లు-కొత్తగా ఏర్పాటు మంజూరు చేశాం, జనవరి మాసాంతానికి అన్నీ పూర్తి అవుతాయి. ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్/యస్‌పియం కూడా అడిగారు. అది కూడా శాంక్షన్ చేశాం.

హైదరాబాదు చుట్టూ రింగు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ ఉత్పత్తి అయినా సరే, అన్ని వైపుల నుంచి తప్పకుండా అది హైదరాబాదు చేరుకోవాలి. ఏ వైపునైనా ఒకటి, రెండు జనరేషన్ స్టేషన్స్‌కి టెక్నికల్‌గా ఇబ్బందులు వచ్చినా సరే ఆ పర్టిక్యులర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలగకూడదని మొత్తానికి కనెక్షన్ ఇస్తూ, హైదరాబాదు చుట్టూ 400కెవి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. పనులు పూర్తి స్థాయిలో వేగవంతంగా జరుగుతున్నాయి. హైదరాబాదు నగరంలో ఒక్క నిముషం కాదు కదా, ఒక్క సెకను కూడా కరెంటు పోకుండా చేయవలసిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాం. పాత నగరంలో జనవరి తర్వాత ఎటువంటి ఇబ్బందులు రావని నేను ఈసందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వానలు, తుఫానులు వచ్చినపుడు కొన్ని ఇబ్బందులు కలిగిన మాట వాస్తవమే. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు మనం చేయగలిగిందేమీ లేదు. నాలుగైదు నెలల క్రితం తుఫానులు వచ్చినపుడు ఒకరోజు 52వేల ఫిర్యాదులు వస్తే 24 గంటల్లోనే 99శాతం ఫిర్యాదులను అటెండ్ చేసి అన్నింటినీ పునరుద్ధరించినందుకు మా విద్యుత్ శాఖ సిబ్బందిని, సియండిలతో సహా, ప్రతి ఒక్కరికి అభినందలు తెలియజేస్తున్నాను. మా సియండిలు నిద్రపోకుండా రాత్రి, పగలు పర్యవేక్షిస్తూ వాటిని పునరుద్ధరించడం జరిగింది.

గౌరవ సభ్యులు ఇతర విషయాలను మాదృష్టికి తీసుకొచ్చారు. వారికి సహజంగా ఉండే అనుమానాలు కావచ్చు, ఉత్సాహం కావచ్చు, భవిష్యత్తులో ఈరాష్ట్రం ఇంకా బాగుండాలనే ఉద్దేశంతో అనుమానాలు వెలిబుచ్చారు. దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫర్వాలేదు కానీ భవిష్యత్తుకి సంబంధించి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రణాళిక ఉందా అని సభ్యులు అడిగారు. తప్పకుండా ఉంది. ఇప్పటికిప్పుడు మనకున్న విద్యుత్ లభ్యత చూస్తే .. ఎపి జెన్కోలో మన షేర్ థర్మల్ పవర్ నుంచి 3344 మెగావాట్లు, సింగరేణి టిపిపి నుంచి 12వేల మెగావాట్లు, సెంట్రల్ జనరేషన్ స్టేషన్స్ నుంచి మన షేర్ క్రింద 2048మెగావాట్లు వస్తోంది. లాంగ్ టెర్మ్ ఓపెన్ యాక్సెస్ ద్వారా మనం తీసుకుంటున్నది 839మెగావాట్లు.... మొత్తం కలిపితే 7432మెగావాట్లు ఉంది. జాయింట్ సెక్టారు నుంచి 30 మెగావాట్లు వస్తోంది. గతంలో ఉన్న ఒప్పందాల వల్ల ప్రైవేటు సెక్టారులో 925 మెగావాట్లు వస్తోంది. హైడల్‌లో మన ప్రస్తుత ఉత్పత్తి సామర్థ్యం 2351 మెగావాట్లుంది. సోలార్ కానీ, నాన్ కన్వెన్షనల్ ఎనర్జీలో కానీ వెయ్యి మెగావాట్లకి సిఓడి ఇప్పటికే చేసి ఉన్నాం. మొత్తం దేశంలో రాజస్థాన్ తర్వాత మనమే అత్యంత ఎక్కువ సోలార్ ఎనర్జీ ఉత్పత్తి చేసి సిఓడి చేసుకున్న రాష్ట్రంగా రికార్డు సృష్టించాం. గుజరాతు కన్నా పైనే ఉన్నాం. సోలార్ విద్యుత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా త్వరలో రికార్డు సాధించబోతున్నాం. రాబోయే రోజుల్లో పెరిగే డిమాండు .. గృహ వినియోగం కావచ్చు, పారిశ్రామిక అవసరాలకు కావచ్చు, సంవత్సరానికి 15శాతం పెరుగుదల అనుకుంటే, దానికి అదనంగా మనం చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా విద్యుత్ అవసరం అవుతుంది. భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టునుంచి మనకి రావలసింది 1080 మెగావాట్లు, సింగరేణి టిపిపి నుంచి 800 మెగావాట్లు, ఛత్తీస్‌ఘడ్ నుంచి మనం తీసుకోవాలనుకుంటున్నది 1000 మెగావాట్లు,, కొత్తగూడెం టిపిపి ఏడో స్టేజ్ నుంచి మనం తీసుకోవాలనుకుంటున్నది 800 మెగావాట్లు, యాదాద్రి నుంచి 4వేల మెగావాట్లు, సోలార్ ఎనర్జీకి సంబంధించి మొత్తంగా 5వేల మెగావాట్లకి ప్లాన్ ఉంది. భవిష్యత్తులో పులిచింతల నుంచి 90 మెగావాట్లు వస్తుంది. మొత్తం కలుపుకుంటే 8770 మెగావాట్లకు చేరుకుంటుంది. యన్‌టిపిసి ద్వారా 4000 మెగావాట్లు వాళ్లు మనకి ఇవ్వవలసిన అవసరం ఉంది. 25వేల మెగావాట్లకు పైగా తెలంగాణ రాష్ట్రం కలిగి ఉండాలి, మనం ఇతరుల మీద ఆధారపడే అవసరం లేకుండా, ప్రభుత్వ రంగ సంస్థలైన జెన్కోలాంటి వాటి ద్వారా వీలైనంత ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే విషయంపై గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు.

ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. గౌరవ ఎల్ఓపి గారు ఒకవైపు అభినందిస్తూనే, ఇది మాది అని చెప్పారు. సంతోషం, ఆరోజు ఏ ప్రభుత్వమున్నా భవిష్యత్ అవసరాల కోసం చేయవలసిందే. అందులో అనుమానం లేదు. కాకపోతే మన ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటికీ నాలుగు నుండి ఆరు గంటలకు పైగా పవర్ కట్ ఉంది. తమిళనాడులో నాలుగు నుండి ఎనిమిది గంటలు, కేరళలో రెండు నుండి నాలుగు గంటలు పవర్ కట్ ఉంది. మొన్న వేసవిలో ఢిల్లీలో కూడా పవర్ కట్ ఉందనే మాట విన్నాం. మీరు చేయలేదని మేము అనడం లేదు. వారొక సామెత చెప్పారు. నాకు కూడా ఈసందర్భంగా ఒక సామెత గుర్తుకొస్తోంది. పెళ్లయిన తెల్లారే పిల్లలు ఎంతమందని అడిగితే ఏమి చెప్పాలి? ప్రాజెక్టుల ప్రపోజల్స్

వచ్చిన తెల్లారే.. మీరు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు, మొత్తం మేమే చేశామంటున్నారు. మీరు చేస్తే మమ్మల్ని చేయమని అడిగే ఖర్మ ఉండేది కాదు కదా! నిజమే, మీరు ఉచితంగా తెచ్చారు. కానీ మేమేదో పైసలు అడుగుతున్నామని అంటున్నారు. మీరు ఉచితంగా తెస్తే ఎందుకు ధర్నాలు ఉంటుండే, ఎందుకు రాస్తారోకోలు ఉంటుండే, ఎందుకు సిబ్బంది మీద దాడులు జరుగుతుండేవి? ఏ ఎండాకాలం చూసినా సిబ్బందిని పదిసార్లు, ఇరవైసార్లు, యాభైసార్లు నిర్బంధించిన సంఘటనలు మనం చూశాం . సిబ్బంది దాడులకు గురైన సందర్భాలను చూశాం.

అధ్యక్షా, నేను రాజకీయాల జోలికి పోవడం లేదు. విమర్శలు చేయడం లేదు. మేమే చేశాం, మీరొచ్చిన తర్వాత కాలేదని చెప్పడం కరెక్టు కాదు. నిజమే, మీకు ఒక ప్లానింగ్, చిత్తశుద్ధి ఉంటే అలా జరిగి ఉండేది కాదు కదా ! మేము ఒక మెగావాట్ కూడా ఉత్పత్తి చేయకుండానే, రైతాంగం తప్ప మిగతా వినియోగదారులకు 24 గంటల విద్యుత్ ఎలా ఇస్తున్నాం, రైతాంగానికి ఆరు గంటల నుంచి తొమ్మిది గంటలకు ఎలా పెంచగలిగాం? ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, చేయాలని ఉంటే ఆరోజు కూడా మీకు సాధ్యమయ్యేదే . కానీ మీకు చిత్తశుద్ధి లేక కాలేదు. మిమ్ములను ఎన్నుకొన్న ప్రజల పట్ల, ఈ తెలంగాణ రాష్ట్ర రైతాంగం పట్ల మీకు చిత్తశుద్ధి లేదు. అందుకే మీరు ఇవ్వలేకపోయారు. మేము అదే చెప్పాం. మేము తెల్లారే ఉత్పత్తి చేశామని, ఇది మా గొప్పతనమని మేము చెప్పలేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు ఏమి ఇచ్చారో, ఎవరు ఏమి తెచ్చారో తెలంగాణ ప్రజలకి అన్ని విషయాలు తెలుసు. మీమీద నేను విమర్శలు చేయడం లేదు, ఉన్నదే మాట్లాడుతున్నాను. మీరు ప్లాంటు మొదలుపెట్టి పోయింది కూడా వాస్తవమేనని చెప్పాను. మీరు ప్లాంటు మొదలుపెట్టారు, మీరు చేసిన అలాంటి ప్లాంట్లు చాలా ఉన్నాయి. నేను స్పష్టంగా చెబుతున్నాను. నేను విమర్శలు చేయడం లేదు. మీరు సామెతలు చెబుతున్నందుకు నాకు కూడా ఒక సామెత గుర్తుకొచ్చి చెప్పాను. కెటిపిపి, ఆర్‌టిపిపి మీ హయాంలోనే ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి వాటి పరిస్థితి ఏమిటో, కేవలం రెండేళ్లకాలంలోనే అవెందుకు అంత స్పీడుగా పూర్తి అయ్యాయో ప్రజలకు అర్థమవుతుంది. అంతకు ముందు సంవత్సరాల తరబడి నత్త నడక నడిచిన ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే వేగం అందుకున్న విషయం ప్రజలందరికీ కూడా తెలుసు. తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం నడిచిన నాడు వాళ్ల పాత్ర ఏమిటి, ఉద్యమం తర్వాత వాళ్ల పాత్ర ఏమిటో ప్రజలు స్పష్టంగా తెలుసుకుంటున్నారు. అందులో సందేహం లేదు.

గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ అక్కడ ఏమీ ఇవ్వలేదని చెప్పారు. ఈదేశంలో ఏదైనా ఒక ప్రాజెక్టు ప్రారంభించడానికి ల్యాండ్ అక్విజిషన్ చేస్తే మొట్టమొదటిసారిగా ప్రజలందరూ సంతృప్తి పడే పద్ధతిలో ల్యాండ్ అక్విజిషన్ చేపట్టిన ఏకైక ప్రాజెక్టు యాదాద్రి ప్రాజెక్టని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. ఆ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ కూర్చొని చర్చించి, ప్రాజెక్టుని ఆహ్వానించారు. అక్కడ టెక్నికల్‌గా ఉన్న సమస్యలను అధిగమించడానికి ముఖ్యమంత్రిగారు మానవతా దృక్పథంతో వ్యవహరించారు. పట్టాలకు సంబంధించిన సమస్యలుంటే, టెక్నికల్ విషయాలు ప్రధానం కాదు, అధికారుల పొరపాటు కావచ్చు, 40, 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగుచేసుకుంటూ ఆ ప్రజలు బతుకుతున్నారు, ఒక్కసారిగా వాళ్లను డిస్‌ప్లేస్ చేస్తే ఇబ్బంది పడతారు, ఏ పద్ధతిలో చేస్తారో చేయండి కానీ వాళ్లందరినీ సంతృప్తి పరచిన తర్వాతే ప్రాజెక్టు ప్రారంభించండని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా చెప్పారు, నేను కూడా నిర్వాసితుడినే, నాకు తెలుసు వాళ్ల బాధలేమిటో, ఏ ఒక్క నిర్వాసితుడు కూడా బాధ పడకూడదు, ఇతరుల గురించి వాళ్ల ఆస్తులను త్యాగం చేస్తున్న వారిని కడుపులో పెట్టుకొని చూసుకోవలసిన బాధ్యత మన మీద ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు చెప్పిన దానికి అనుగుణంగా వాళ్లందరూ సంతృప్తి పడేలా కాంపెన్జేషన్ చెల్లించడం జరిగింది. ఒక గ్రామానికి సంబంధించి టెక్నికల్ సమస్య వచ్చింది. ఒకవారం, పది రోజుల్లో ఆ గ్రామం సమస్య కూడా పూర్తిగా పరిష్కారం అవుతుంది. నిర్వాసితులందరూ సంతృప్తి పడే పద్ధతిలో కాంపెన్జేషన్ ఇచ్చి, ఆ ప్రాజెక్టుకి సంబంధించి భూములను తీసుకోవడం జరిగింది.

నేను ఈరోజు ఇచ్చిన స్టేటుమెంటులో చాలా స్పష్టంగా చెప్పాను. గతాన్ని ప్రస్తావించాను, వర్తమానం ఏమిటో చెప్పాను. భవిష్యత్తులో తెలంగాణాలో వినియోగదారులకు ఏరకంగా విద్యుత్ సరఫరా అవుతుందో చెప్పాను. ప్రత్యేకించి విద్యుత్ ధరలకు సంబంధించి, కొనుగోలైనా, అమ్మకమైనా వాటన్నింటినీ కూడా ఇఆర్‌సి మాత్రమే నిర్దేశిస్తుందని గౌరవ యల్‌ఓపి గారికి తెలుసు. వారు గతంలో విద్యుత్ శాఖామంత్రిగా కూడా పని చేశారు. అన్ని విషయాలు వారికి తెలుసు . ఛత్తీస్‌ఘడ్ నుండి మనం తీసుకోవాలనుకుంటున్న విద్యుత్‌కి కూడా ఆనాడు గతంలో జరిగిన పొరపాటు వల్ల, నార్త్ గ్రిడ్‌కి సౌత్ గ్రిడ్‌కి లింకు లేకుండా ఉందో దానికి సంబంధించి ఇజిసిఐయల్

వేసే లైనులో కూడా గత గత ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేసి వాటా తీసుకోకుండా ఉండడం వల్ల, దాని నుంచి వచ్చే ఇబ్బందుల నుండి బయట పడడం కోసం కొత్తగా వేయబోతున్న లైను ఏదైతే ఉందో దాంట్లో తప్పకుండా మన వాటా తీసుకోవాలని, ఏదో ఒక ఒప్పందం ఉంటేనే దాంట్లో మనకు వాటా వచ్చే అవకాశం ఉంది కాబట్టి, వీలైనంత తొందరగా ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందానికి వస్తే మనకి వార్ధా–డిచ్‌పల్లి లైనులో మనకి షేర్ తీసుకోవడానికి అవకాశం ఉందని దాంట్లో బుక్ చేసుకున్న మాట వాస్తవం.

2.00 మ. దానిద్వారా తప్పకుండా తక్కువ రేటుకు విద్యుత్ వచ్చే దాంట్లో ఎటువంటి సందేహం లేదు. దేశంలో ఎక్కడనో చాలా విద్యుత్ ఉత్పత్తి ఉన్నది, మనకేదో రూపాయికి, అర్థ రూపాయికే దొరుకుతుందనే మాటలు ఉత్త ఉపన్యాసాలకే తప్ప, టెండర్‌లోకి వెళ్లినప్పుడు వాస్తవ విషయం ఏమిటనేది మనకు కనబడుతోంది. మనం ప్రాక్టికల్‌గా వెళ్లాలి తప్ప, గాలిలో, ఊహల్లో వెళ్లడానికి లేదు. ప్రైవేటు వారి దగ్గరకు పోతే వాడు ఒకరోజు రూపాయి అనవచ్చు, మరోరోజు రెండు రూపాయలు అనవచ్చు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొనే ప్రైవేటు వారి మీద పూర్తిగా ఆధారపడకుండా ఉండడం కొరకే వీలైనంత మేరకు మన టిఎస్ జెన్‌కో ద్వారానే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలి. ప్రభుత్వ రంగ సంస్థల మీదనే ఆధారపడాలనే ఉద్దేశ్యంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తి స్థాయిలో మన ప్రభుత్వరంగ సంస్థలైన టిఎస్ జెన్‌కో ద్వారానే విద్యుత్ ఉత్పత్తిని చేయిస్తున్నారు.

అదేవిధంగా నిర్మాణ రంగాన్ని కూడా భారత ప్రభుత్వ సంస్థ అయిన బిహెచ్‌ఈఎల్‌కే ఇస్తున్నాము తప్ప, ప్రైవేటు వారిని ఎక్కడా ప్రోత్సహించలేదు. అంత పారదర్శకంగా పని చేస్తూ పూర్తి స్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థలు ఆరోగ్యంగా ఉండేలా చూస్తున్నాము. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ప్రజలకు తక్కువ రేట్లలో నాణ్యమైన విద్యుత్‌ని అందజేసే అవకాశం ఉందని చెప్పి ముందుకు పోతున్న ఏకైక విద్యుత్ సంస్థ ఈ దేశంలో తెలంగాణ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థలు మాత్రమేననే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గర్వంగా తెలియజేస్తున్నాను.

ఇదే సందర్భంలో బహుశా సభ్యులడిగిన అన్ని అనుమానాలు నివృత్తి అయినావని నేను భావిస్తూ ఈరోజు ఈ చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులందరికీ కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : శనివారం 17వ తేది ఉదయం 10.00గం.లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమయింది.

(The House then adjourned at 2.02 pm to meet again on 17th December, 2016 at 10.00 A.M.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**